## ఘనంగా సామూహిక వరలక్ష్మి వ్రతాలు

**వరలక్ష్మి మాతను పూజించిన వారికి అష్టైశ్వర్యాలు సిద్ధిస్తాయి..**

**కల్వకుర్తి, ఆగస్టు 16 ప్రభాతవార్త:**ప్రతి సంవత్సరం శ్రావణమాసంలో పౌర్ణమిని పురస్కరించుకొని శుక్రవారం ఆలయంలో సామూహిక వ్రతాలు నిర్వహించారు. ఆలయ ఫౌండర్ ట్రస్టీ ఆధ్వర్యంలో శ్రావణ 2వ శుక్రవారాన్ని పురస్కరించుకొని ఆలయంలో భక్తులు పెద్ద ఎత్తున సామూహిక వ్రతాలు నిర్వహించారు. వరలక్ష్మి వ్రతాలను శాస్త్రోక్తంగా వేదమంత్రోచ్చరణల మధ్య ఘనంగా నిర్వహించారు. లక్ష్మిదేవి, భక్త సులభురాలు, ధనం, భూమి, విజ్ఞానం, ప్రేమ కీర్తి, శాంతి, సంతోషం కలుగుతాయన్నారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం, అవోపా, వాసవీక్లబ్, వనితాక్లబ్ మరియు అనుబంధ సంస్థల సభ్యులు పాల్గొన్నారు.



సామూహిక వరలక్ష్మి వ్రతం నిర్వహిస్తున్న దృశ్యం

మహబూబ్‌నగర్ వార్త



నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

## నిరుద్యోగ యువత ఉపాధికి

# రుణ సదుపాయం...!



హాజరైన జిల్లా ఉన్నత అధికారులు



అధికారుల సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి జూపల్లి కృష్ణారావు



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

- బ్యాంకర్లు రైతులకు తిరిగి రుణాలు ఇవ్వాలి..
- రుణ ప్రణాలిక ప్రకారం బ్యాంకర్లకు ఇచ్చిన లక్ష్యాలను
- వంద శాతం సాధించే విధంగా చర్యలు...!
- ప్రతి మంగళవారం రైతు వేదికల్లో రైతు సభలు జరగాలి...!

**రాష్ట్ర అబ్కారీ, పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు**

**సమావేశంలో హాజరైన జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

**వనపర్తి ప్రతినిధి ఆగష్టు 16 ప్రభాతవార్త :** ఆర్థిక సంవత్సరంలో వార్షిక రుణ ప్రణాళిక ప్రకారం బ్యాంకర్లకు ఇచ్చిన లక్ష్యాలను వంద శాతం సాధించే విధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర అబ్కారీ, పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ 2016 తర్వాత ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో సాగునీటి లభ్యత పెరిగి వ్యవసాయంతో పాటు రైతుల ఆర్థిక స్థోమత పెరిగిందన్నారు. అదేవిధంగా రైతుల రుణమాఫీ సైతం జరిగి బ్యాంకుల రుణాలు అన్ని తిరిగి జమ అయ్యాయని, అందువల్ల అదేస్థాయిలో బ్యాంకర్లు రైతులకు తిరిగి రుణాలు ఇవ్వాలని కోరారు. రైతు రుణమాఫీ ద్వారా వనపర్తి జిల్లాలో దాదాపు 400 కోట్లు బ్యాంకు ఖాతాల్లో జమ అయ్యాయని, వ్యవసాయ రుణాలు మాత్రం 10 శాతం దాటలేదని వాపోయారు. ఈ ఆర్థిక సంవత్సరంలో రూ. 3454.92 కోట్లు వ్యవసాయ రుణాలు ఇచ్చేందుకు వార్షిక రుణ ప్రణాళిక లక్ష్యంగా పెట్టుకోగా జూన్,2024 వరకు కేవలం 324.92 కోట్లు మాత్రమే ఇవ్వడం జరిగింది. యం.ఎస్.యం.ఈ, ప్రయారిటీ సెక్టార్లు అయిన విద్యా, గృహ నిర్మానం తదితర రంగాల్లో 3961 కోట్ల రుణాలు ఇచ్చేందుకు లక్ష్యంగా పెట్టుకోగ ఇచ్చింది మాత్రం 386.28 కోట్లని అన్నారు. జిల్లా అభివృద్ధిలో బ్యాంకులు భాగస్వాములు కావాలని, వ్యవసాయ రుణాలతో పాటు నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేందుకు రుణ సదుపాయం ఉన్న రంగాలపై యువతకు అవగాహన కల్పించాలని కోరారు. రైతులు పంట రుణాలకు వెళ్ళినప్పుడు ఇబ్బందులు పెట్టకుండా రుణాలు ఇవ్వాలని సూచించారు. కొన్ని బ్యాంకులు రుణాలు ఇచ్చేందుకు నిరాకరిస్తున్నాయని, ఇంతకు ముందు రుణాలు పొంది రుణామఫీ జరిగిన తర్వాత తిరిగి రుణాలు అడిగితే అభ్యంతరాలు పెడుతున్నాయని కొంతమంది రైతులు కమిటీ దృష్టికి తీసుకువచ్చారు. అసైన్డ్ ల్యాండ్, లావుని పట్టా భూములకు రుణాలు ఇవ్వడం లేదని ఫిర్యాదు చేవారు. స్పందించిన జిల్లా కలెక్టర్ అసైన్డ్ భూములు, లావుని పట్టాలు ఇచ్చింది ప్రభుత్వమే, ప్రభుత్వం వాటిని తిరిగి తీసుకునేది ఉంటే నష్టపరిహారం చెల్లిస్తారు అలాంటప్పుడు రుణాలు ఎందుకు ఇవ్వడం లేదని బ్యాంకర్లను ప్రశ్నించారు. అసైన్డ్ భూములు ఇంకొకరికి అమ్మడానికి వీలు లేదు కానీ వ్యవసాయ రుణం తీసుకోడానికి ఎలాంటి అడ్డంకులు లేవని చెప్పారు. అదేవిధంగా రైతులు, మహిళా సంఘాల సభ్యులు రుణాలు తీసుకునేటప్పుడు డిపాజిట్ కింద లేదా సేవింగ్ కింద అగ్రిమెంట్ చేసుకోవడం సరికాదన్నారు. లబ్ధిదారులకు ముందు వివరించి చెప్పాలని, వారు సమ్మతం ఇస్తే తప్ప బలంతంగా అగ్రిమెంట్ పై సంతకాలు తీసుకోవద్దని తెలియజేశారు. ప్రతి మంగళవారం రైతు వేదికల్లో రైతు సభలు ఏర్పాటు చేయడం జరుగుచున్నాయని, అక్కడ బ్యాంకర్లు హాజరై రుణాల పై అవగాహన కార్యక్రమం నిర్వహించాలని సూచించారు. జిల్లాలో చాలా బ్యాంకులు డిపాజిట్లకు తగ్గ రుణాలు (సి.డి.రేషియా) పాటించడం లేదని అన్నారు. సి.డి. రేషియో ఖచ్చితంగా పాటించాలని బ్యాంకర్లను సూచించారు. కలెక్టరేట్ కాంప్లెకన్స, వనపర్తి పట్టణంలోని సమీకృత మార్కెట్ సముదాయంలో కోత్తగా బ్యాంకులు, ఏ.టి యం నెలకొల్పాలని సూచించారు. ఈ సమావేశంలో యల్.డి.ఒ రిజకర్వ్ బ్యాంక్ రెహమాన్,నాబార్డ్ ఏ.జి.యం మనోహర్ రెడ్డి, ఏపీజీవిబి ఆర్.యం రంజిత్ కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి సుధాకర్ రెడ్డి, లీడ్ బ్యాంక్ మేనేజర్ కౌశల్ కిషోర్ పాండే, యూనియన్ బ్యాంక్ ఏ.జి యం మురళీ, జిల్లా సంక్షేమ శాఖల అధికారులు, బ్యాంకర్లు, కొంతమంది రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు మంచి జరగాలి...

- రుణమాఫీ రైతు చేతికి అందించాలని బ్యాంకర్లకు కలెక్టర్ సూచన
- పంట రుణమాఫీ పథకం 2024 బ్యాంకర్లతో సమీక్ష సమావేశం
- నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ బదావత్ సంతోష్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఆగస్టు 16 ప్రభాతవార్త:**రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేసిన పంట రుణమా ఫీ పథకం అర్హులైన రైతులందరికి అందే విధంగా చూడాలని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ జిల్లా బ్యాంక్ అధికారులను కోరారు. సమీకృత జిల్లా కార్యా లయాల సముదాయం లోని సమావేశ మంది రంలో శుక్రవారం రుణమాఫీ అంశంపై బ్యాంకర్లతో కలెక్టర్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. రైతులకు లబ్ధి చేకూపర్చాలనే సంకల్పంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రుణమాఫీ పథకం డబ్బులు సంబంధిత రైతుల చేతికి అందాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ మేరకు బ్యాంకర్లు -మిగతా4లో..

## ప్రభుత్వాసుపత్రిలో సాధారణ ప్రసవాల సంఖ్య పెరిగేలా చూడాలి

**ఆసుపత్రిని తనిఖీ చేస్తున్న జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్**



3లో..

ప్రభుత్వాసుపత్రిలో పెషెంట్‌లతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

## నేడు మహబూబ్‌నగర్ పట్టణ బంద్

**మహబూబ్‌నగర్ బ్యూరో,ఆగష్టు 16 ప్రభాతవార్త :** బంగ్లాదేశ్‌లో హిందూ దేవాలయాలు హిందూ సంస్థలు హిందువులపై జరుగుతున్న దాడులను నిరసిస్తూ శనివారం హిందూ ఐక్యవేదిక మహబూబ్‌నగర్ పట్టణం బంద్‌కు పిలుపునిచ్చింది. కార్యక్రమంలో భాగంగా ఉదయం 11 గం.లకు టిటిడి నుంచి శాంతి ర్యాలీ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రతి ఒక్కరు సంపూర్ణంగా పాల్గొని మద్దతు తెలపాలని కోరారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ మద్దతు పాలమూరు బంద్ కార్యక్రమానికి ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షులు డా. రామ్మోహన్ సంపూర్ణ సహకారాన్ని తెలియజేశారు. హిందూ ఐక్య వేదిక ఆధ్వర్యంలో శనివారం చేపట్టే ఈ బంద్‌కు, ప్రభుత్వ డాక్టర్లు, ప్రైవేట్ నర్సింగ్ హోమ్‌లు, ఆసుపత్రులు సిబ్బంది, అలాగే హోమియోపతి, ఆయుర్వేదిక్, డాక్టర్లందరూ కలిసికట్టుగా ఈ బంద్‌కు మద్దతు తెలుపుతున్నామని తెలిపారు. అలాగే నేడు ఉదయం 10 గం.లకు తెలంగాణ చౌరస్తా కూడా నుండి ప్రభుత్వ ఆసుపత్రి వరకు డాక్టర్లు, సిబ్బంది కలిసి ర్యాలీ చేపడుతున్నట్లు తెలిపారు. ర్యాలీ అనంతరం జిల్లా కలెక్టర్ ఎస్పీలకు వినతి పత్రాన్ని అందజేయనున్నట్లు పేర్కొన్నారు. అలాగే బెంగాల్‌లో జూనియర్ డాక్టర్‌పై జరిగిన ఘటన సిగ్గుచేటని తెలిపారు.





జడ్చర్ల పట్టణంలో శుక్రవారం సాయంత్రం కురిసిన వర్షానికి నేతాజీ చౌక్ నుంచి సిగ్నల్ గడ్డ వైపు వెళ్లె ప్రధాన రహదారిపై వర్షపు నీరు చేరడంతో కొన్ని వాహనాలు నీట మునిగాయి. చిరువ్యాపారుల తోపుడు బండ్లు , వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడి గంట పాటు ఎక్కడికక్కడ ట్రాపిక్ జామ్ ఏర్పడి ప్రజలు చాలా ఇబ్బంది పడ్డారు. - జడ్చర్ల,ఆగష్టు 16, ప్రభాతవార్త

## ధరణి దరఖాస్తులు పెండింగ్‌లో ఉంచొద్దు

**మహబూబ్‌నగర్ కలెక్టర్ విజయేంద్రబోయ ఆదేశం**

**నవాబ్‌పేట తహసీల్దార్ కార్యాలయం ఆకస్మిక తనిఖీ**



తహసీల్దార్ కార్యాలయంలో అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్

**మహబూబ్‌నగర్ బ్యూరో,ఆగష్టు 16 ప్రభాతవార్త :** ధరణి దరఖాస్తులను సరైన విధంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ విజయేందిరబోయి అన్నారు. శుక్రవారం ఆమె మహబూబ్‌నగర్ జిల్లా, నవాబ్‌పేట మండల తహసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ధరణి దరఖాస్తుల పెండింగ్‌ను ఆమె ఆన్‌లైన్‌లో పరిశీలించారు. ధరణి దరఖాస్తులపై తహసిల్దార్ నాన్యా నాయక్ సిబ్బందితో సమీక్షిస్తూ దరఖాస్తులన్నింటిని -మిగతా4లో..

## దొంగ పట్టివేత... 18 తులాల బంగారం రీకవరి...

**- కేసు చేధించిన సీఐ విష్ణువర్ధన్‌రెడ్డి,**

**ఎస్ఐ కురుమూర్తిలను అభినందించిన జిల్లా ఎస్పీ**



నిందితుడి వివరాలు వెల్లడిస్తున్న సీఐ, ఎస్ఐ

**వెల్దండ,ఆగస్టు 16 ప్రభాతవార్త:**వెల్దండ మండల పరిధిలోని కొట్ర చౌరస్తా వద్ద పోలీసులు వాహనాలు తనిఖీ చేస్తుండగా శుక్రవారం హైదరాబాద్ నుంచి బైక్ టీఎస్07హెచ్ జెడ్ 3212 వాహనంపై అనుమానస్పదంగా తిరుగుతుండగా... సీఐ విష్ణువర్ధన్‌రెడ్డి, ఎస్ఐ కురుమూర్తిలు అతడిని పట్టుకొని తనిఖీ చేయగా అతని దగ్గర కొంత బంగారం లభ్యం కావడంతో అతని స్థానిక పోలీస్‌స్టేషన్‌కు తరలించి వివరాలు సేకరించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీఐ విష్ణువర్ధన్‌రెడ్డి, ఎస్ఐ కురుమూర్తిలు మాట్లాడుతూ హైదరాబాద్, అంబర్‌పేట, బతుకమ్మకుంట, రామకృష్ణగుడిసెలకు చెందిన అల్లం శివ (27) గత నెల రోజులుగా వెల్దండ పరిసర ప్రాంతాల్లో దొంగతనాలకు పాల్పడినట్లు ఒప్పుకున్నారు. పెద్దాపూర్ గ్రామంలో ఒక ఇంట్లో దొంగతనం చేసిన 2.50తులాల బంగారం, కుప్పగండ్లలో 7.50తులాల బంగారం,ఊర్కొండ మండలంలోని రేవల్లి గ్రామంలో 3.5తులాల బంగారు అభరణాలు, కల్వకుర్తి మండలం యంగంపల్లి గ్రామంలో 5గ్రాములు, మిడ్జిల్ మండలంలో వాడ్యాల గ్రామంలో 4 తులాల బంగారు అభరణాలు మొత్తం 18తులాల బంగారం దొంగలించినట్లు ఒప్పుకున్నాడు. దొంగలించిన బంగారాన్ని రీకవరి చేసి రిమాండ్‌కు పంపినట్లు తెలిపారు. దీంతో జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ సీఐ విష్ణువర్ధన్‌రెడ్డి, ఎస్ఐ కురుమూర్తిలతో పాటు సిబ్బందిని ఎస్పీ అభినందించారు.

## ఇంటింటా పూర్తిస్థాయిలో జ్వరాల సర్వే నిర్వహించాలి

**రోగులు ప్రవేట్ ఆసుపత్రులను ఆశ్రయించకుండా వైద్య సేవలు అందించాలి**

**ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ చేసిన జిల్లా ఇన్చార్జి అదనపు కలెక్టర్**



ఆసుపత్రిలో సిబ్బందితో మాట్లాడుతున్న జిల్లా ఇంచార్జి అదనపు కలెక్టర్ నర్సింగ్ రావు



ఓపి దగ్గర గర్భిణీలకు నిర్వహించే పరీక్షలపై వివరాలు తెలుసుకుంటున్న జిల్లా ఇన్చార్జి

**ఇటిక్యాల ఆగష్టు 16 ప్రభాతవార్త :** వర్షాకాల సీజన్ కావడంతో ప్రజలు వివిధ రోగాల బారిన పడే అవకాశం ఉంటుందని అలాంటి వారికి ప్రభుత్వాసుపత్రిలోనే మంచి వైద్య సేవలు అందించి ప్రైవేటు ఆసుపత్రులను ఆశ్రయించకుండా చూడాలని ఏకాక గ్రామాలలో ఇంటింటా పూర్తి స్థాయిలో జ్వరాల సర్వే నిర్వహించి రోజు వారీగా ఎంపీడీవోకు సమాచారం అందించాలని జిల్లా స్థానిక సంస్థల ఇన్చార్జి అదనపు కలెక్టర్ నర్సింగ్ రావు డాక్టర్లను ఆదేశించారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని ఆయన తనిఖీ చేసి పూర్తి స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని గ్రామాలలో జ్వరాలు,డయేరియా, డెంగు, మలేరియా వంటి బారిన పడిన వివరాలను డాక్టర్ల ద్వారా అడిగి తెలుసుకున్నారు. గ్రామాలలో జ్వరాలు ఇతర రోగాల బారిన పడి ఉన్నట్లయితే ఆ గ్రామాలలో శానిటేషనన చేయాలని. ఫాగింగ్ వంటి పనులు చేపట్టాలని ఎంపీడీవో మహమ్మద్ హజార్ మోహియుద్దీన్ ను ఆదేశించారు. అలాగే జ్వరాల సర్వేను పూర్తి స్థాయిలో వైద్య సిబ్బంది తో నిర్వహించి మూడు రౌండ్లుగా నిర్వహించేలా చూడాలన్నారు. డాక్టర్లు. సిబ్బంది బాధ్యతగా పనిచేస్తే పేద ప్రజలు వైద్యం కోసం ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లి లక్షల రూపాయలు ఖర్చు చేయాల్సిన అవసరం ఉండదని ప్రభుత్వ ఆసుపత్రిలోనే రోగులను గుర్తించి మంచి వైద్య సేవలు అందించి పేద ప్రజలు బాగోగులు చూడాల్సిన అవసరం డాక్టర్ల పై ఉందన్నారు. ఈ సందర్భంగా రక్త పరీక్షలను అవసరమయ్యే మెటీరియల్ పై అడిగి తెలుసుకుని ఓపి కేంద్రాన్ని పరిశీలించి గర్భిణీ స్త్రీలకు కనీసం మూడు సార్లు బీపీ చెక్ చేయాలని సిబ్బందికి సూచించారు. అలాగే ఆసుపత్రికి -మిగతా4లో..

## వట్టెం నిర్వాసితులకు ఇచ్చిన హామీలన్ని అమలు చేయాలి

**వెంకటాద్రి రిజర్వాయర్ పనులను అడ్డుకున్న నిర్వాసితులు**

**తహసీల్దార్, ఎస్సైల హామీతో నిరసన విరమించిన నిర్వాసితులు**



కంపెనీ ఎదుట బైఠాయించిన నిర్వాసితులు

**బిజినేపల్లి,ఆగష్టు 16 ప్రభాతవార్త :** పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో భాగంగా నిర్మిస్తున్న వట్టెం (వెంకటాద్రి) రిజర్వాయర్‌లో సర్వం కోల్పోయిన నిర్వాసితులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలన్ని అమలు చేయలని నిర్వాసితులు డిమాండ్ చేశారు. వెంకటాద్రి రిజర్వాయర్ పనులు చేసుకున్న హెచ్ఈఎస్ కంపెనీ ముందు శుక్రవారం నిర్వాసితులు, ఆర్అండ్ఆర్ కాలనీ వాసులు, పరిహారం అందని బాధితులు రిజర్వాయర్ పనులను అడ్డుకొని టెంట్ వేసి బైఠాయించారు. ఈ సందర్భంగా ఆర్అండ్ఆర్ కాలనీకి చెందిన ముడావత్ రామునాయక్ మాట్లాడుతూ ప్రాజెక్టు నిర్మాణం కోసం అవసరమైన 4500 ఎకరాల భూమితో పాటు నివాస గృహాలను, దేవాలయాలను, తాత, ముత్తాతల సమాధులను సర్వం త్యాగం చేస్తే ప్రభుత్వం కాని, సంబంధిత కాంట్రాక్టర్లు కాని ఇచ్చిన హామీలు అమలు చేయకుండా కాలయాపన చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. భూ నిర్వాసితుల కోసం ప్రభుత్వం ఆర్అండ్ఆర్ కాలనీ నిర్మాణం కోసం 61.50 ఎకరాల భూమి కేటాయించింది. అందులో 466 మంది భూ నిర్వాసితులకు, పాఠశాల, గ్రామ పంచాయతీ, ప్రైమరీ హెల్త్ సెంటర్, కమ్యూనిటీ ఫంక్షన్ హాల్ వంటి మౌలిక వసతుల -మిగతా4లో..

## అంటువ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి



మూడవ వార్డులో పర్యటిస్తూ ప్రజలకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

**ఆత్మకూర్ ఆగష్టు 16 ప్రభాతవార్త :** ప్రస్తుత వర్షాకాల సీజన్లో అంటువ్యాధుల పట్ల పట్టణ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆత్మకూర్ మున్సిపల్ చైర్ పర్సన్ గాయత్రీ రవి కుమార్ యాదవ్ ,మున్సిపల్ కమిషనర్ నాగరాజు తదితరులు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం రోజు ఫ్రైడే డ్రైడే కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని మూడవ కౌన్సిలర్లు వైద్య సిబ్బంది తదితరులు విస్తృతంగా పర్యటించి ప్రజలకు అంటువ్యాధుల పై అవగాహన కల్పించారు. ప్రజలు తమ గృహాలలో ఎప్పటికప్పుడు నీటిని పారబోయాలని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని పట్టణ పాలకవర్గం చేస్తున్న కృషికి ప్రజల తోడ్పాటు అందించాలని వారు విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నటువంటి ఫ్రైడే కార్యక్రమానికి పట్టణ ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుందని చైర్మన్ కమిషనర్ లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ విజయభాస్కర్ రెడ్డి ,కౌన్సిలర్లు అశ్విని కుమార్, రామకృష్ణ ,తబస్సుం బేగం, మున్సిపల్ సిబ్బంది, ఆగర్యోశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వివాహ శుభాకార్యాలలో పాల్గొన్న ఎమ్మెల్యే



**గద్వాల, ఆగష్టు 16 ప్రభాతవార్త:** గద్వాల జిల్లా అయిజ మండల కేంద్రము లోని ఫంక్షన్ హాల్లో జరిగిన వివాహ వేడుకలో గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి పాల్గొని నూతన వధూ వరులను అక్షింతలు వేసి ఆశీర్వదించారు. అనంతరం కె.టి దొడ్డి మండల పరిధిలోని సిద్దోనిపల్లి గ్రామంలో మాజీ సర్పంచి నూతన గృహప్రవేశానికి ఎమ్మెల్యే హాజరయ్యారు. గద్వాల పట్టణంలో కుంట వీధి నందు నూతన గృహప్రవేశానికి ఎమ్మెల్యే హాజయ్యారు. ఎమ్మెల్యే వెంట మాజీ జడ్పీ చైర్మన్ బండారి భాస్కర్, మాజీ వైస్ ఎంపీపీ రామకృష్ణ నాయుడు, కాంగ్రెస్ పార్టీ నాయకులు రఘువర్ధన్ రెడ్డి, ప్రభాకర్ గౌడ్, ఉరుకుంద, హనుమంతు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

**శ్రీస్వామి బేబీ ప్రోప్ స్టూడియో ప్రారంభోత్సవానికి హాజరైన ఎమ్మెల్యే...**

గద్వాల జిల్లా కేంద్రంలో నూతన శ్రీ స్వామి బేబీ ప్రోప్ స్టూడియోను ఎమ్మెల్యే కృష్ణమోహన్ శుక్రవారం ప్రారంభించారు. స్టూడియో యజమాని ఎమ్మెల్యే కి శాలువా కప్పి పుష్పగుచ్ఛం ఇచ్చి ఘనంగా సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే స్టూడియో లోని చిన్నపిల్లలకు సంబంధించిన ఫోటోషూట్ పరికరాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ మురళి, నరహరి, శ్రీనివాసులు, మాజీ వైస్ ఎంపీపీ రామకృష్ణ నాయుడు, నాయకులు రామకృష్ణ శెట్టి, శేఖర్ రెడ్డి, బాలాజీ, నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## అవార్డు గ్రహీతకు అభినందనలు



అవార్డు అందుకుంటున్న డాక్టర్ చైతన్య

**పెబ్బేరు ఆగష్టు 16 ప్రభాతవార్త :** 78 వ స్వతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా వనపర్తి కలెక్టరేట్ లో నిర్వహించిన కార్యక్రమం లో ఉత్తమ ప్రతిభ కనబర్చినందుకు, గత 5 సంవత్సరాల నుండి వనపర్తి జిల్లా ప్రభుత్వ అస్పత్రిలో విశిష్ట సేవలు అందిస్తూ కరోనా మహమ్మారి సమయంలో ప్రజలకు మెరుగైన వైద్యం అందించినందుకు డాక్టర్ చైతన్యగౌడ్ఉత్తమ ప్రతిభ అవార్డు అందుకున్న సందర్భంగావారికి ఇవే మా హార్థిక శుభాకాంక్షలు తెలియజేసిన తౌమలపల్లెమాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్,రామన్‌గౌడ్,రాము,రంగా తెలిపారు.

## పెబ్బేరులో కేటీఆర్ దిష్టిబొమ్మ దహనం

**పెబ్బేరులో ఆగష్టు 16 ప్రభాతవార్త:** పెబ్బేరు మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ మాజీ సర్పంచ్ అక్కి సుశీల ఆధ్వర్యంలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ మహిళలకు ఉచిత బస్ ప్రయాణం పట్ల మహిళలను కించపరుస్తూ బస్‌లలో బ్రేక్ డాన్సులు, రికార్డింగ్ డిన్స్‌లు చేయండి అంటూ అత్యంత ఆవహేళనగా మహిళల పట్ల ఇంత అవమాన కరంగా మాట్లాడి మహిళల ఆత్మ గౌరవాన్ని దెబ్బతీసిన కేటీఆర్ వైఖరిని నిరసిస్తూ వనపర్తి జిల్లా పెబ్బేరు మాజీ సర్పంచ్ ఆధ్వర్యంలో శుక్రవారం సుభాష్ చౌరస్తాలో కేటీఆర్ దిష్టబొమ్మ ను దగ్ధం చేశారు. ఈ నిరసన కార్యక్రమాలలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని మహిళల ఉచిత బస్ అనుచిత వ్యాఖ్యలను చేసిన కేటీఆర్ పై చర్యలు తీసుకోని మహిళ లోకానికి మీడియ ముందు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్, వనపర్తి జిల్లా బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్ సాగర్, గంధం రాజశేఖర్, కౌన్సిలర్ అక్కమ్మ, భారత గౌడ్, మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్, బుర్రమోని రాములు యాదవ్, భాను ప్రకాష్ రెడ్డి, సత్యనారాయణ, షకీల్, దయాకర్ రెడ్డి, శివ సాయి, దాబా సత్తి, నరసింహ నాయుడు,తదితరులు పాల్గొన్నారు.

## టెక్నాలజీ కోర్సులో ప్రవేశాల కోరకు అవగహన కార్యక్రమం

**గద్వాల,ఆగష్టు 16 ప్రభాతవార్త:** డిప్లొమా ఇన్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ కోర్సులో ప్రవేశాల కోరకు అవగహన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా చేనేత, జౌళి శాఖ సహాయ సంచాలకులు గోవిందయ్య ఓ ప్రకటనలో తెలిపారు. హైదరాబాద్ పొట్టి శ్రీరాములు విశ్వవిద్యాల యం ద్వారా మూడేళ్ల డిప్లొమా ఇన్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ కోర్సుకు రాష్ట్ర వ్యాప్తంగా 60 సీట్లు కేటాయించబడ్డాయని తెలిపారు. పదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు తమ దరఖాస్తులను ఈ నెల 31 వరకు వెబ్సైట్ ద్వారా సమర్పించాలని, పూర్తి వివరాల కోసం ఐడిఓసిలో చేనేత, జౌళి కార్యాలయంలో సంప్రదించగలరని తెలిపారు. ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీలో ప్రవేశాల గురించి వివరణ ఇచ్చేందుకు స్పెషల్ ఆఫీసర్ రతన్ కుమార్ ఈ నెల 17 ఉదయం 10 గంటలకు, జిల్లాలోని హరిత హోటల్‌లో ఒక అవగాహన సమావేశం నిర్వహించను న్నారు. ఈ సమావేశంలో కోర్సు యొక్క విషయాలు, ప్రవేశ పద్దతులు ఇతర ముఖ్యమైన వివ రాల గురించి మాట్లాడుతారని తెలిపారు. జోగులాంబ, గద్వాల వనపర్తి, నాగర్‌కర్నూల్ జిల్లాలోని చేనేత సంఘాల అధ్యక్షులు మాస్టర్ వీవర్స్ ఈ అవగాహన కార్యక్రమానికి హజరు కాగలరని తెలిపారు.

## ఘనంగా వరలక్ష్మీ వ్రతం పూజలు



పూజలో పాల్గొన్న మహిళలు

**పెబ్బేర్ ఆగష్టు 16 ప్రభాతవార్త:** పెబ్బేరు మున్సిపల్ పరిధిలోని అయ్యప్ప స్వామి దేవాలయం షిరిడి సాయిబాబా దేవాలయంలో శుక్రవారం రోజు ఘనంగా వరలక్ష్మీ వ్రతం పూజలు చేశారు. గృహినులు అత్యంత భక్తి శ్రద్ధలతో ఆచరించే వ్రతం వరలక్ష్మీ వ్రతం సంపదలను ప్రసాదించే ఈ వ్రతాన్ని మాసంలో పౌర్ణమికి ముందుగా వచ్చే శుక్రవారం చేసుకోవడం సంప్రదాయం. శ్రావణ మాసానికి శుక్రవారం దీనికి కారణం శ్రీ సుక్తాంలోని మొదటి శ్లోకం లోకైక దీపం కూరం అంటూ శ్రీ మహాలక్ష్మీ ని వర్ణిస్తుంది లక్ష్మీదేవి సమస్త లోకానికి వెలుగునిచ్చే దీపం ఆమే క్షీరసాగర తనయ శ్రావణ నక్షత్రం జన్మ తిథిగా ఉన్న శ్రీహరిని భర్తగా పొందింది పౌర్ణమి రోజున శ్రావణం నక్షత్రం ఉండే మాసమే శ్రావణమాసం పౌర్ణమి నాడు సోడాషా కళలతో ప్రకాశించే చంద్రుడు లక్ష్మీదేవికి తోబుట్టువు అటూ పుట్టినిల్లు ఇటూ మెట్టినిల్లు కాంతులతో వికసిల్లుతూ ఉంటుంది. శుక్రవారం ఉదయం 10 గంటలకు గణపతి, గౌరీ పూజ సాముహిక వరలక్ష్మీ వ్రతం పల్లకి సేవ మధ్యాహ్నం అన్న ప్రసాద వితరణ చేశారు ఈ కార్యక్రమాన్ని గృహిణులు హిందువులు పాల్గొన్నారు.

**ఇటిక్యాల ఆగష్టు 16 ప్రభాతవార్త:** మండల పరిధిలోని బీచుపల్లి పుణ్యక్షేత్రంలో గల కోదండ రామాలయంలో రెండవ శ్రావణ శుక్రవారం సందర్భంగా ఉదయం సుప్రభాత సేవ, అమ్మవారి అలంకరణ, విశేష తిరుణారాధన సామూభిక వరలక్ష్మి వ్రతం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో దత్తు స్వామి. భువనచంద్ర స్వామి ఆధ్వర్యంలో వరలక్ష్మి వ్రతం ప్రత్యేక పూజలు మహిళ భక్తులచే చేయించారు. ఈ సందర్భంగా పాల్గొన్న భక్కులకు ఆలయ పాలక మండలి ఆధ్వర్యంలోఉచిత అన్నదాన కార్యక్రమంనిర్వహించినట్లు ఆలయమేనేజర్ సురేంద్రరాజు తెలిపారు.



బీచుపల్లి కోదండ రామాలయంలో వరలక్ష్మీ వ్రతంలో పాల్గొన్న మహిళా భక్తులు

## బాలల హక్కులను ప్రతి ఒక్కరూ కాపాడాలి



బాలబాలికలకు సంబంధించి కరపత్రాలను విడుదల చేస్తున్న అధికారులు

**ఇటిక్యాల ఆగష్టు 16 ప్రభాతవార్త :** బాలల హక్కులను ప్రతి ఒక్కరు కాపాడాల్సిన బాధ్యత ఉందని జిల్లా బాలల పరిరక్షణ లీగ్ ల్ ఆఫీసర్ శివయ్య సూచించారు. శుక్రవారం మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మండల పరిధిలోని చాగాపురం గ్రామంలో మహిళా సమాఖ్య సభ్యులను అవగాహన కార్యక్రమం నిర్వహిం చడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా బాలల పరిరక్షణ విభాగం లీగల్ ఆఫీసర్ శివయ్య, చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ శివలీల హాజరై మాట్లాడుతూ బాలలకు సంబంధించిన సమస్యల గురించి, వారి పట్ల తల్లిదండ్రులు తీసుకోవాల్సిన జాగ్రత్తల పై మహిళా సం ఘాల సభ్యులకు వివరించారు. అలాగే ప్రభుత్వం బాలలకు కొన్ని హక్కులను కల్పించిందని ఆ హక్కులను కాపాడే బాధ్యత ప్రతి పౌరుని పై ఉందని నేటి సమాజంలో తల్లిదండ్రులు సంపద అంటే వారి పిల్లలే కాబట్టి పిల్లలను ఉన్నత చదువులు చదివిస్తూ మంచి భవిష్యత్తుకు పునాదులు వేయాలని సూచించారు. పిల్లలు చదువుకోవడం వలన భవిష్యత్తులో ఎలాంటి నిర్ణయాలు అయినా తీసుకోగలరని చిన్న పిల్లలను బాల కార్మికులు గా పని చేయించినట్లయితే వారి జీవితం నాశనం అవుతుందన్నారు. బాలికలకు 18 సంవత్సరాలు నిండకుండా వివాహాలు జరిపించినట్లయితే చాలా సమస్యలు వస్తాయని వివాహ నిషేధ చట్టం 2006 ప్రకారం ఒక బాల్య వివాహం జరిపినట్లైతే రెండుసంవత్సరాల జైలు శిక్ష,ఒకలక్ష రూపాయలు జరిమానా విధించబడుతుందని గ్రామ ప్రజలకు వివరించారు. ఈకార్య క్రమంలో చైల్డ్ హెల్ప్ లైన్ వర్కర్ లక్ష్మి, పంచాయతీ కార్యదర్శి రవి గౌడ్, సచ సెంటర్ కేస్ వర్కర్ శోభ, డ్రగ్ అడిక్షన్ కృష్ణ, విబికే సత్యరెడ్డి, మహిళాసమాఖ్య సిసికురుమయ్య,ఏఎన్ఎంలు, అంగన్వాడి టీచర్లు, ఆశవర్కర్లు,మహిళా సమాఖ్యసభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## వ్యాధులు ప్రబలకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలి

● డాక్టర్ జయచంద్ర మోహన్



కంచిరావుపల్లిలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రికార్డులు పరిశిలిస్తున్న డాక్టర్ జయచంద్ర మోహన్

**పెబ్బేర్ ఆగష్టు 16 ప్రభాతవార్త:** పెబ్బేరు మున్సిపల్ పరిధిలోని 2వ వార్డులో జరుగతున్న ఫ్రైడే డ్రైడే కార్యక్రమమును తనిఖీ చేసిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖధికారి, వారు మాట్లాడుతూ ఫ్రైడే డ్రైడే గురించి పట్టణ ప్రజలకు వ్యాదులు ప్రబలకుండా ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి ప్రతి శుక్రవారం రోజు ఇంటి ముందర, ఇంటి పై కప్పున ఉన్న ప్లాస్టిక్ కంటైనర్స్, పగిలిపోయిన కుండలు, పూలకుండిలు, ఎయిర్ కూలర్లు, సిమెంట్ ట్యాంకులలో, పాత టైర్లలో నీళ్ల నిలవకుండా చూసుకోవాలని వైద్య సిబ్బందికి పట్టణ ప్రజలకు తెలియజేసారు. పెబ్బేరు మండలం కాంచిరావు పల్లి గ్రామములో జరుగుతున్న ఫ్రైడే డ్రైడే కార్యక్రమం కూడా తనిఖీ చేశారు. కార్యక్రమంలో పెబ్బేరు మున్సిపల్ చైర్ పర్సన్ ఎద్దుల కరుణశ్రీ సాయినాథ్, మున్సిపల్ కమిషనర్ అదిశేషు, హెల్త్ అసిస్టెంట్ రాజశేఖర్, యోగేష్, ఎఎన్ఎం లావణ్య, వెంకట నర్సమ్మ, ఆశా కార్యకర్తలు,మున్సిపల్‌సిబ్బంది,అంగన్వాడీకార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా అటల్ బిహారీ వాజ్‌పేయి వర్ధంతి



వాజ్ పేయి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకులు

**వనపర్తి టౌన్ ఆగష్టు 16 ప్రభాతవార్త:** వనపర్తి పట్టణ అధ్యక్షులు బచ్చు రాము మాట్లాడుతూ అటల్ బిహారీ వాజ్‌పేయి రెండు పర్యాయాలు 11వ, 14వ భారత ప్రధాన మంత్రిగా పనిచేశారు. పార్టీలకు అతీతంగా భారతీయుల మనుమలు గెలిచిన నేత అటల్ బిహారీ వాజ్‌పేయి. తన నాయకత్వంతో నవభారత నిర్మాణానికి బాటలు వేసిన నాయకుడు, ప్రధానమంత్రిగా , బిజెపి కురువృద్ధుడుగా, అటల్ బిహారీ వాజ్‌పేయి ప్రధాని ఉన్నప్పుడు కార్గిల్ యుద్ధం జరిగింది. యుద్ధంలో దాదాపు 500 మంది సైనికులు చనిపోయిన ఒక్క ఇంచ్ భూమిని కొడకా ప్రత్యర్థులను ఇవ్వకుండా తుద ముార్తించిన ఘనత ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయికి దక్కింది భారత దేశంలో ఫోర్ వే లైన్ దివంగత భారత ప్రధాని చేయడం జరిగింది. అంత్యోద్యయ అన్నపూర్ణ ఎన్నో పథకాలు ఇవ్వడం వాజ్ పేయికే దక్కింది పార్టీ తొలి అధ్యక్షుడిగా కీర్తి గడించిన మహానేత ఈనాడు మన మధ్య లేరు. భారతమాత సేవలో ప్రతి సమస్యకు పరిష్కారం కోసం ప్రభుత్వం వైపు చూసే అలవాటులో మార్పు రావాలి. ప్రభుత్వ కార్యక్రమాల్లో పూర్తి ప్రజాస్వామ్య దృక్పథం దిశగా బాటలు వేయాలి అన్న ఆయన మాటలను మరొక్కసారి గుర్తుకు చేసుకుంటూ శుక్రవారం ఆయన వర్ధంతి సందర్భంగా వనపర్తి బిజెపి కార్యాలయంలో పట్టణ శాఖ ఆధ్వర్యంలో వారికి ఘన నివాలులు అర్పించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు బచ్చురాము, యువమోర్చా జిల్లా అధ్యక్షులు ,రాజశేఖర్ గౌడ్ ,పట్టణ ప్రధాన కార్యదర్శిలు ,రాము, రాయన్న ,ఐటీ సెల్ కన్వీనర్ విజయ్ కుమార్ ,పీఎం రాము ,గోవిందు తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక పాఠశాల అభివృద్ధికి గ్రామస్తుల చేయూత



విద్యార్థులకు షూస్ పంపిణీ చేస్తున్న దృశ్యం

**అడ్డాకుల,ఆగష్టు 16 ప్రభాతవార్త:** మండల పరిధిలోని పొన్నకల్ గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల అభివృద్ధికి శుక్రవారం గ్రామస్తులు ఇతోధికంగా తమ చేయూతనందిస్తున్నారు. లాభం కొంత మానుకు పొరుగు వాడికి తోడుపడవోయ్ అన్న గురజాడ స్ఫూర్తితో ప్రాథమిక పాఠశాలలోని 110 మంది విద్యార్థులకు 30 వేల రూపాయలతో గ్రామపెద్దలు దోనూర్ రంజిత్‌రెడ్డి బూట్లు అందజేశారు. అదేవిధంగా దోనూరు హేమవర్ధన్‌రెడ్డి పాఠశాలకు పది కుర్చీలను బహూకరించారు. దోనూరు లింగారెడ్డి పాఠశాల ఆవరణలో సిసి కెమెరా ఏర్పాటు చేశారు. గణేష్ నాయిబ్రాహ్మణ బ్యాండ్ సెట్‌ను సాయికృష్ణ మైక్‌సెట్‌ను పాఠశాలకు అందజేశారు. ఈ సందర్భంగా గ్రామపెద్దలు దాతలు దోనూర్ రంజిత్‌రెడ్డి హేమవర్ధన్‌రెడ్డిలు మాట్లాడుతూ ప్రభుత్వ బడిని అభివృద్ధి చేసుకొనుటకు తమవంతు సహకారం ఉంటుందని విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నత శిఖరాలకు ఎదగాలని మన గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. మరి కొంతమంది గ్రామ యువకులు ముందుకు వచ్చి మేము కూడా భవిష్యత్తులో పాఠశాల అభివృద్ధి కోసం తమశక్తి మేరకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయ బృందంచే దోనూరు రంజిత్‌రెడ్డి, దోనూరు హేమవర్ధన్‌రెడ్డి, గణేష్, సాయికృష్ణలను శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో పాఠశాలఉపాధ్యాయులుహెచ్‌ఎంవెంకటేష్, డి.జనార్ధన్, రవి నాయక్,స్వాతి,అంగన్‌వాడి టీచర్లుసరిత,అమీన్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## దేవాలయ నిర్మాణానికి భూమి పూజ



భూమి పూజ చేస్తున్న మఖ్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

**ఆత్మకూర్ ఆగష్టు 16 ప్రభాతవార్త :** ఆత్మకూరు మండలంలోని పిన్నంచర్ల గ్రామంలో నూతనంగా నిర్మించ తలపె ట్టినటువంటి అభయాంజనేయ స్వామి దేవాలయ నిర్మాణానికి మఖ్తల్ శాసన సభ్యులు వాకిటి శ్రీహరి శుక్రవారం రోజు భూమి పూజ నిర్వహించారు. గత కొన్ని సంవత్సరాలుగా దేవాలయ నిర్మాణం చేపట్టాలంటే గ్రామ పెద్దలు గ్రామస్తులు అధికారులకు విజ్ఞప్తి చేయడంతో దేవాలయశాఖ ఆధ్వ ర్యంలో 40 లక్షల నిధ లను మంజూరు చేయించి నూతన దేవాలయ నిర్మాణానికి శ్రీకారం చుట్టనున్నట్లుగా గ్రామ దేవాలయ కమిటీ నిర్వాహకులు కృష్ణారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దేవాలయ నిర్మాణానికి భూమి పూజ చేసిన అనంతరం ప్రసంగించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పిన్నంచర్ల గ్రామా నికి భూత్పూర్ రిజర్వాయర్ నుండి కూడా నీటిని విడుదల చేసి గ్రామ పరిధిలోని ఆయకట్టు రైతాం గానికి సాగునీరు అందించేందుకు ప్రభుత్వం నిర్ణయిం చిందని అందులో భాగంగానే నీటి విడుదల కొనసా గించినట్లుగా ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లక్ష్మి,మచ్చేందర్,ఎంపీపీ శ్రీనివాసులు, గ్రామ పెద్దలు ,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆస్తి పంచడం లేదని తండ్రిపై దాడి

**లింగాల,ఆగష్టు 16 ప్రభాతవార్త:** ఆస్తి పంచడం లేదని తండ్రిపై దాడిచేసిన సంఘటన మండలంలోని మగ్దుంపూర్ గ్రామంలో శుక్రవారం జరిగింది. ఎస్సై జగన్‌మోహన్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని మగ్దుంపూర్ గ్రామానికి చెందిన పుల్లయ్యకు ముగ్గురు కుమారులు. వారిలో ఇద్దరు కుమారులు భూమికి సంబంధించిన ఆస్తి మాకు పంచాలని తండ్రిని వేధించారు. కొన్ని రోజుల తర్వాత ఆస్తి పంపకాలు చేస్తానని తండ్రి ఇద్దరు కుమారులైన కిరణ్, ఆనంద్‌కు చెప్పాడు. ఆవేశంతో ఆస్తి పంచడం లేదని కుమారులు ఇటుక పెల్లతో కొట్టగా తల పగిలింది. తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై జగన్‌మోహన్ తెలిపారు.

## కెమిస్ట్రీ విద్యార్థులకు ఎక్స్‌టెన్షన్ లెక్చర్



లెక్చర్ ఇస్తున్న అధ్యాపకుడు

**మహబూబ్‌నగర్ బ్యూరో,ఆగష్టు 16 ప్రభాతవార్త :** పాలమూరు యూనివర్సిటీలో కెమిస్ట్రీ విభాగంలో కెమిస్ట్రీ, ఇంటిగ్రేటెడ్ కెమిస్ట్రీ విద్యార్థులకు ఎక్స్‌టెన్షన్ లెక్చర్ జరిగింది. ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ, హైదరాబాద్ నుంచి సీనియర్ ప్రిన్సిపల్ సైంటిస్టు డా. శ్రీధర్‌రెడ్డి, ప్రస్తుతం కెమిస్ట్రీలో జరిగేనూతన పరిశోధనల గురించి, ఇప్పుదున్న టెక్నాలజీనిఉపయోగించుకుని గ్రామీణవిద్యార్థులు కూడా సిఎస్ఐఆర్, గేట్‌నెట్‌లో అర్హతతో ప్రతిష్టాత్మక ఇన్స్టిట్యూట్‌లో పరిశోధన చేసుకోవచ్చని అన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డా.చంద్రకిరణ్, అసోసియేట్ ప్రొ॥ డా.నూర్జహాన్, డా.విజయలక్ష్మి,సుదర్శన్‌రెడ్డి, జ్ఞానేశ్వర్, డా. ప్రదీప్ పాల్గొన్నారు.

## దత్తారంలో వైద్యశిబిరం

**లింగాల,ఆగష్టు 16 ప్రభాతవార్త:** సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అంబట్‌పల్లి వైద్యాధికారి అనిల్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని దత్తారం గ్రామంలో ఆరోగ్యశాఖ అంబట్‌పల్లి ఆధ్వర్యంలో వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య శిబిరంలో టైఫాయిడ్, మలేరియా, కాళ్లనొప్పులు తదితర అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న 70 మందికి ల్యాబ్ టెస్టులు, సిబిపి, హెచ్‌సిఏఐసి, డెంగ్యూ, మలేరియా శాంపుల్స్ సేకరించినట్లు తెలిపారు. అదేవిధంగా గ్రామంలో తిరిగి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఎక్కువగా నీటిని నిల్వ ఉండకుండా చూడాలని, నీరు నిల్వ ఉండడం వల్ల దోమలు నీటిపై ఉండడం వల్ల టైఫాయిడ్, డెంగ్యూ వంటి వ్యాధులు వస్తాయని తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ సుజాత, రాంచందర్, మల్లేష్, కమల, ఆశ కార్యకర్తలు ఉమా, లక్ష్మి, చంద్రకళ, ఎఎన్ఎం సుజాత, గ్రామ పంచాయతీ కార్యదర్శి రాజేష్‌రెడ్డి, అంగన్‌వాడి టీచర్ కళమ్మ పాల్గొన్నారు.

## ఆకాశాన్ని అంటిన పూల ధరలు

● అధిక ధరలను అదుపు చేయాలని వేడుకుంటున్న భక్తులు



మార్కెట్లో పూల దుకాణాలు

**గద్వాల, ఆగష్టు 16, ప్రభాతవార్త:** శ్రావణ మాసంలో వరుస శుభాకార్యాలు, వరలక్ష్మీ వ్రతాల కారణంగా పూల ధరలు మూడింతలు పెరిగి సామాన్యుడికి అందనంత ఎత్తుకు ధరలు పెరిగాయాయి. దీనికి వాతావరణ మార్పులతో దిగుబడి తగ్గడము వలన ధరల పై ప్రభావం చూపుతోందా, లేక ఈ శ్రావణ మాసంలో ఎక్కువగా జరుగుతాయని వ్యాపారస్తులు భక్తుల అవసరాలను అదునుగా చేసుకొనిధరలు పెంచార అనే సందేహాలు భక్తులతో వ్యక్తం అవుతున్నాయి. గత నెలలో మల్లెల ధర కేజీ రూ.550లు ఉండగా ఇప్పుడు రూ.1.500 పలుకుతోంది. తెల్ల చామంతి రూ.200 నుంచి రూ.350 పసుపు చామంతి రూ.150 నుంచి రూ.400 కనకాంబరం రూ.100 నుంచి రూ.300 నుంచి రూ.1,200 కు చేరాయి. ఈ అధిక ధరలతో సామాన్య ప్రజలు కోనలేక కొనక తప్పడంలేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. సంబంధిత అధికారులు ఈ అదిర ధరలను నియంత్రించాలని ప్రజలు వేడుకుంటున్నారు.

## శానిటేషన్ సిబ్బందికి రాఖీలు కట్టిన బిజెపి మాజీ మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్

**గద్వాల,ఆగష్టు16 ప్రభాతవార్త:** బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు, మహబూబ్‌నగర్ ఎంపీ డికే అరుణ, బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు శిల్పా రెడ్డి ఆదేశానుసారం జిల్లా కేంద్రంలో రక్షాబంధన్ కార్యక్రమం నిర్వహించినట్లు జోగులాంబ గద్వాల జిల్లా మహిళా మోర్చ జిల్లా అధ్యక్షురాలు, మాజీ మున్సిపాల్ చైర్మన్ కృష్ణ వేణి తెలిపారు. ఈ రక్షాబంధన్ సందర్భంగా మున్సిపాల్ సిబ్బందికి రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు. ప్రతిరోజు పటణాన్ని శుభ్రంగా ఉంచే మున్సిపల్ సిబ్బందికి రాఖీలు కట్టడం జరిగిందని మాజీ చైర్మన్ కృష్ణవేణి తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి కౌన్సిలర్ రజక జయశ్రీ, మహిళా నాయకురాలు భారతి తదితరులు ఉన్నారు.

## నేడు భూత్పూర్ బంద్‌కు పిలుపు



భూత్పూర్ మున్సిపాలిటీ హిందూ ఐక్య వేదిక సభ్యులు

**భూత్పూర్,ఆగష్టు16,ప్రభాతవార్త:** బంగ్లాదేశ్‌లో హిందువులు, హిందూ దేవాలయాలపై జరుగుతున్న దాడులను నిర సిస్తూ హిందూవులకు మద్దతుగా భూత్పూర్ మున్సిపాలిటీ పరిధిలో శనివారం బంద్‌కు హిందూ ఐక్య వేదిక భూత్పూర్ మున్సిపాలిటీ శాఖ పిలుపునిచ్చింది.హిందూ ఐక్య వేదిక సభ్యులు హస్నాపూర్ శేరుపల్లి చంద్రమౌళి,చీపుర్ల సాయిలు, సత్తూర్ కృష్ణయ్యగౌడ్,శ్యాం సుందరాచారి,గొడుగు మూర్తి, గొడుగు శివశంకర్, లట్టుపల్లి లక్ష్మణ్‌రావు పిలుపునిచ్చారు.బంద్‌కు అన్ని పార్టీలు తమ సంపూర్ణ మద్దతు తెలిపాయి.బీజేపీ నుంచి లిక్కి హరినాథ్‌గౌడ్,ఎంకంపల్లి మల్లేష్,పట్నం శ్రీశైలం,పట్నం రాములు,బీఆర్ఎస్ నుంచి గొడుగు వెంకటరాజు,మండి రాము, కాంగ్రెస్ నుంచి కొండయ్య,మాతరి రాము తదితరులు బంద్‌కు పిలుపునిచ్చారు.

## 18వ వార్డులో వివాదాస్పదమైన భూమిని పరిశీలించిన పోలీస్, రెవెన్యూ అధికారులు



పాత హౌసింగ్ బోర్డులోని వివాదాస్పద స్థలాన్ని పరిశీస్తున్న ఎస్ఐ, ఆర్ఐ

**గద్వాల, ఆగష్టు 16 ప్రభాతవార్త :** గద్వాల పట్టణంలోని పాల హౌసింగ్ బోర్డ్ 18 వ వార్డులో సర్వే నంబర్ 681 భూమి చుట్టు కొలతలు 22 గుంటాలు గల భూమి విషయంలో కాలాని వాసులకు, ఇతరులకు పంచాయతీ నడుస్తున్న సందర్భంగా గద్వాల పట్టణం ఎస్ఐ శ్రీనివాస్ లు, రెవెన్యూ ఇన్స్పెక్టర్, సర్వేర్ లు వచ్చి అట్టి స్థలాన్ని సందర్శించి పరిశీలన చేసి వెళ్లారు అని, 18 వ వార్డు కాంగ్రెస్ ఇంచార్జి, మాలమహానడు రాష్ట్ర నాయకులు శ్రీనివాస్ లు, సీనియర్ సీటీజన్ ఫోరం జిల్లా అధ్యక్షులు మోహన్ రావులు తెలిపారు. అట్టి స్థలం ప్రభుత్వ స్థలం కాబట్టిఅందులో ఎవరు కూడా ప్రవేశించడానికి వీలులేదని ఆదేశాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు.

## తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం టిఆర్పిఎస్ ఎన్నికలకు బందోబస్తు ఏర్పాటు చేయాలని ఎస్పీకి వినతి

**గద్వాల 16 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షుల ఎన్నికలకు పోలీస్ బందో బస్తు కల్పించాలని జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ పి.శ్రీనివాసరావుని ఆయన కార్యాలయంలో కలిసి కోరినట్లు టిఆర్పిఎస్ జిల్లా ఎన్నికల అధికారి మాకం బాలరాజు తెలిపారు. 18న జిల్లాలో ఉన్న పద్మశాలి కులబంధువులు ఓటరుగా నమోదు చేసుకున్న 545 మంది తమ ఓటు హక్కును వినియోగించుకొనున్నారన్నారు. జిల్లాలో అన్ని ప్రాంతాలనుంచి వచ్చే ఓటర్లకు రాఘవేంద్ర కాలనీలో గల అభయాంజనేయస్వామి దేవాలయంలో రెండు పోలింగ్ బూతులను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా సూమారుగా 48381 మంది పద్మశాలి కులబంధువులు తమ ఓటు హక్కును వినియోగించుకుంటున్నారని తెలిపారు. ఈ అవకాశాన్ని జిల్లా పద్మవాలి ఓటర్లు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా అధికారి సూచించారు. ఓటు వేయడానికి వచ్చే ఓటర్లు ఐడి ప్రూఫ్ తీసుకురావాలని జిల్లా ఎన్నికల అధికారి మాకం బాలరాజు సూచించారు.ఎన్నికలు ఉదయం 7గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ఉంటాయని ఆయన తెలిపారు.



## వందశాతం రుణమాఫీ చేశామనడం హాస్యాస్పదం



రామలింగం

**మక్తల్,ఆగష్టు 16 ప్రభాతవార్త :** రాష్ట్రంలో 100 శాతం మంది రైతులకు రుణమాఫీ చేశామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొనడం హాస్యాస్పదమని, రాష్ట్రంలో ఉన్న రైతులందరికి ప్రతి ఒక్క కుటుంబంలో ఎంత మంది అప్పు తీసుకున్నా అందరికి రూ. 2 లక్షల రుణమాఫీ చేయాలని తెలంగాణ ఉద్యమకారుడు రుద్రసముద్రం రామలింగం డిమాండ్ చేశారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రంలో ఉన్న రైతాంగానికి సంపూర్ణంగా రైతు రుణమాఫీ చేయాలన్నారు. ఇప్పటివరకు కేవలం 40 శాతం మంది రైతులకు మాత్రమే రుణమాఫీ వర్తించిందన్నారు. ఈ విషయమై అధికారిక లెక్కలు సైతం ఉన్నాయని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం రైతులందరి రుణాలు మాఫీ చేయాలని లేనిపక్షంలో త్వరలో జరగబోయే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగిన బుద్ధి చెప్తారని ఆయన అన్నారు.

## ఉప్పునుంతలలో మాజీ మంత్రి కెటిఆర్ దిష్టిబొమ్మ దగ్ధం



మాజీ మంత్రి కెటిఆర్ దిష్టిబొమ్మ దహనం చేస్తున్న పార్టీ శ్రేణులు

**ఉప్పునుంతల,ఆగష్టు 16 ప్రభాతవార్త :** మాజీ మంత్రి కెటిఆర్ ఆర్టీసి బస్సులో ప్రయాణించే మహిళల పట్ల అనుచిత వ్యాఖ్యలు చేయడం పట్ల నాగర్ కర్నూల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ ఆదేశాల మేరకు శుక్రవారం మండల కేంద్రమైన ఉప్పునుంతల పోచమ్మ చౌరస్తాలో మాజీ మంత్రి కెటిఆర్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ఆయన దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. మహిళల పట్ల అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ ఆయన ప్రవర్తన పట్ల కాంగ్రెస్ పార్టీ నాయకులు విరుచుకుపడ్డారు. దిష్టిబొమ్మ దగ్ధంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కట్ట అనంతరెడ్డి, తిప్పర్తి నరసింహారెడ్డి, కాల్వ గోవర్ధన్‌రెడ్డి, బిసి సెల్ మండల అధ్యక్షుడు మడ్డి తిరుపతయ్యగౌడ్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు చింతగాళ్ళ శ్రీనివాసులు, సింగిల్ విండో డైరెక్టర్ ఆలూరి శ్రీనివాసులు, యువజన కాంగ్రెస్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి శేఖర్‌గౌడ్, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు భాస్కర్, ఆనంద్ సింగ్, మహిళా కార్యకర్తలు, యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## బంగ్లాదేశ్‌లో హిందూ, మైనారిటీల రక్షణకు యుఎన్ఓ జోక్యం చేసుకోవాలి

### ఎంఆర్‌యూఎఫ్‌రాష్ట్ర కన్వీనర్ హనీఫ్ అహ్మద్ డిమాండ్



హనీఫ్ అహమ్మద్

**గద్వాల ఆగష్టు 16 ప్రభాతవార్త :** బంగ్లాదేశ్ లోని హిందూ, మైనారిటీల రక్షణకు తక్షణమే యు ఎన్ ఓ జోక్యం చేసుకోవాల్సిన అవసరం ఉందని ఎంఆర్ యూఎఫ్ రాష్ట్ర కన్వీనర్ హనీఫ్ అహమ్మద్ డిమాండ్ చేశారు. వారికి సంపూర్ణ రక్షణ, మత సంస్థలను కాపాడేందుకు తగిన చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. మైనారిటీల పరిస్థితి బంగ్లాదేశ్ సహా ప్రపంచ వ్యాప్తంగా పలు దేశాలలో ఆందోళనకరంగా ఉందని విచారం వ్యక్తం చేశారు. ఈ క్లిష్టమైన సమయంలో మానవీయ శక్తులు స్పందించి బాధితులకు బాసటగా నిలవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. బంగ్లాదేశ్‌లో శాంతి యుత వాతావరణం నెలకొల్పేందుకు భారత్ తన వంతు కృషి చేయాలని అదేవిధంగా వివిధ దేశాల ఎంబసీలు చొరవ చూపాలని ఈ సందర్భంగా హనీఫ్ అహ్మద్ విజ్ఞప్తి చేశారు.

## ఎమ్మెల్సీ కోదండరామకి ఘన సన్మానం



ఎమ్మెల్సీ కోదండరాం కి ఘన సన్మానం చేస్తున్న టిజేఎస్ నాయకులు

**వనపర్తి రూరల్ ఆగష్టు 16 ప్రభాతవార్త :** హైదరాబాదులోని తెలంగాణ జన సమితి రాష్ట్ర కార్యాలయములో ప్రొఫెసర్ కోదండరాం ను వనపర్తి టీజేఎస్ , వనపర్తి జన సమితి నాయకులు ఘనంగా సన్మానించారు. శుక్రవారం రోజు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రొఫెసర్ కోదండరాం ను రాష్ట్ర శాసనమండలి సభ్యునిగా నియమించిన అనంతరం కోదండరాం శాసనమండలి సభ్యునిగా ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం తెలంగాణ జన సమితి రాష్ట్ర కార్యాలయం వచ్చిన సందర్భంగా నాయకులు ఆయనను ఘనంగా సన్మానించారు, ప్రొఫెసర్ కోదండరాం ను ఎమ్మెల్సీ గా నియమించి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ అధినేత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి , తెలంగాణ ప్రణాళిక బోర్డు వైస్ చైర్మన్ జిల్లెల చిన్నారెడ్డి కి వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి కి తెలంగాణ మంత్రి వర్గానికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా టిజేఎస్ జిల్లా అధ్యక్షుడు యంఏ, ఖాదర్ పాషా, మహనీయుల స్ఫూర్తి వేదిక రాష్ట్ర కన్వీనర్ ప్రజావాగ్గేయకారుడు రాజారాం ప్రకాష్, వాల్మీకి సంఘం ఉమ్మడి జిల్లా కన్వీనర్ మండ్ల దేవన్న నాయుడు ప్రజా గాయకుడు బాలే మియ, ఉద్యమకారులు చాంద్ పాష, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి కేటీఆర్ దిష్టిబొమ్మ దగ్దం...



మాజీ మంత్రి కేటీఆర్ దిష్టిబొమ్మ దగ్దం చేస్తున్న దృశ్యం

**వెల్దండ, ఆగస్టు 16 ప్రభాతవార్త:** మహిళలను కించపరిచే విధంగా మాజీ మంత్రి కేటీఆర్ వ్యాఖ్యలను నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మోతిలాల్ నాయక్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని హైదరాబాద్-శ్రీశైలం జాతీయ రహదారిపై దగ్దం చేశారు. ఈ సందర్భంగా మోతిలాల్‌నాయక్ మాట్లాడుతూ మహిళలను కించపరిచే విధంగా కేటీఆర్ మాట్లాడటం సబబు కాదని, మహిళలకు వెంటనే కేటీఆర్ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సింగిల్‌విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్యగౌడ్, పార్టీ నాయకులు పుల్లయ్య, నాగేష్‌గౌడ్, ఎర్ర శ్రీను ముదిరాజ్, ముదిగొండ రమేష్, రామచంద్రయ్య, హామీద్, కృపానందం, మహేష్, సమీర్ అహ్మెద్ షేక్, కిష్టాలు, భరత్‌గౌడ్, జయరాం తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వాసుపత్రిలో సాధారణ ప్రసవాల సంఖ్య పెరిగేలా చూడాలి



ప్రభుత్వాసుపత్రిలో పెషెంట్‌లతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

**మక్తల్, ఆగష్టు 16 ప్రభాతవార్త :** ప్రభుత్వ ఆసుపత్రిలో సాధారణ ప్రసవాల సంఖ్య పెరిగేలా చూడాలని నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. శుక్రవారం ఆమె మక్తల్ ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో నేపథ్యంలో ప్రజలు సీజనల్ వ్యాధుల బారినపడే అవకాశం ఎక్కువగా ఉన్నందున వైద్య సిబ్బంది ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలన్నారు. అన్ని రకాల మందులు ఆసుపత్రిలో అందుబాటులో ఉండేలా చూసుకోవాలన్నారు. డెంగ్యూ కేసులకు సంబంధించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ మధ్య కాలంలో కుక్క కాటుకు గురైన వారి సంఖ్య ఎక్కువ ఉందని, తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కేటీఆర్ దిష్టిబొమ్మ దహనం



రాజీవ్ చౌక్ లో కేటీఆర్ దిష్టి బొమ్మ దగ్ధం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

**వనపర్తి ప్రతినిధి ఆగష్టు 16 ప్రభాతవార్త :** వనపర్తి పట్టణంలోని రాజీవన గాంధీ చౌరస్తాలో వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల చందర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అందరు కలిసి కేటీఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ్ చంద్ర మాట్లాడుతూ సొంత చెల్లెలికి క్యాబినెట్‌లో స్థానం కల్పిస్తానంటే ఓర్వలేని కేటీఆర్ గత పది సంవత్సరాల పరిపాలనలో మహిళాలకు ఒక్క సంక్షేమ పతకం కూడా ఇవ్వలేని బిఆర్ఎస్ పార్టీ కేటీఆర్ అహంకార పూరిత పాలనకు ప్రజలు తగిన గుణపాఠం చెప్పిన ఇప్పటికి మీ అహంకార బుద్ధి మారలేదు దేశంలో మహిళల పట్ల సాంస్కరం సభ్యత లేని పార్టీ వ్యక్తులు ఎవరైనా ఉన్నారంటే అది బిఆర్ఎస్ పార్టీలో మాత్రమే వెతికితే నీచమైన పార్టీ బిఆర్ఎస్ అని, ఆ పార్టీలో పనిచేస్తున్న అధినాయకత్వం నుంచి కార్యకర్త వరకు స్త్రీల పట్ల గౌరవం ఉండదు ఎందుకంటే మహిళల్లో ఉంటే మొదటి క్యాబినెట్‌లో మహిళలకు మంత్రులుగా అవకాశం కల్పించలేదు రెండో క్యాబినెట్‌లో ప్రతిపక్షాలు గగోలు పెడుతున్నాయని అవకాశం కల్పించారు, మహిళా కమిషన్ అనేది మర్చిపోయారు. మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో పార్లమెంట్ ఎన్నికల్లో మహిళలు పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారు భారీ మెజార్టీ ఇచ్చారు. ఓట్లు వేసి గెలిపంచడం జరిగింది. వారి మీద పగ కసి ద్వేషం పెంచుకున్న కేటీఆర్ మహిళల పట్ల అసభ్యకరమైనటువంటి అనుచిత వ్యాఖ్యలు చేయడం జరిగింది. అంటే మహిళలు ఉచితంగా ఆర్టీసీ బస్సులలో ప్రయాణం చేస్తుంటే చూసి ఓర్వలేక జీర్ణించుకోలేక ఒక్కొక్కరికి ఒక్కో ఫ్రీ బస్ ఇయ్యండి బ్రేక్ డాన్సులు రికార్డింగ్ డాన్స్ చేసుకుంటారు అని కారు కూతలు కుయ్యడం జరిగింది, కేటీఆర్ ఖబర్దార్ నీకు తెలంగాణ రాష్ట్రంలో మహిళా లోకం పై మరొకసారి మాట్లాడితే చీపుర్లు తిరిగేసి కొడతారు. తెలంగాణ రాష్ట్రం మొత్తం మహిళా లోకం తరిమి తరిమి కొడతారు. కాబట్టి మరొకసారి మహిళల పట్ల అనుచిత వ్యాఖ్యలు చేస్తే బిడ్డ నీవు నీ నాయకులు తెలంగాణ రాష్ట్రంలోనే తిరగలేరు మహిళా లోకం హెచ్చరిస్తుంది. ఖబర్దార్ కేటీఆర్, ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య, మున్సిపల్ కౌన్సిలర్స్ బి వెంకటేవ్వర్లు ,చీర్ల సత్యం సాగర్ ,విభూతి నారాయణ ,లక్ష్మి రవి యాదవ్ ,సుమిత్ర ,యాదగిరి, జయసుధ ,మధు గౌడ్, భువనేశ్వరి శ్యామ్ ,వినోద్ వనపర్తి నియోజకవర్గ సమన్వయకర్త లక్కాకుల సతీష్, మాజీ కౌన్సిలర్ కృష్ణబాబు, వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ద్వారపోగు వెంకటేష్ ,ఓబీసీ పట్టణ అధ్యక్షులు బొంబాయి మన్నెంకొండ ,మార్కెట్ యార్డ్ డైరెక్టర్ లతీఫ్ రాజసింహారెడ్డి, చుక్క రాజు, బొలమోని నరసింహ ,నరేష్, సాగర్ ఈశ్వర్ గౌడ్ ,రఘు యాదవ్, ఆర్‌బి రవి సాగర్, నరేందర్ ,అయూబ్ ఖాన్ ,ఎండి వసీం, ఎండి ఇర్ఫాన్ ,ఎండి సమీర్ ,తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు కేటీఆర్ క్షమాపణలు చెప్పాలి



కొత్తకోటలో కేటీఆర్ దిష్టి బొమ్మను దగ్ధం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

**కొత్తకోట ఆగష్టు 16 ప్రభావార్త :** తెలంగాణ మహిళల పట్ల అవమానకరంగా మాట్లాడి వారి ఆత్మ గౌరవాన్ని దెబ్బతీసిన కేటీఆర్ వైఖరిని నిరసిస్తూ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ పిలుపుమేరకు కొత్తకోట పట్టణంలో శుక్రవారం పట్టణ అధ్యక్షులు మేస్త్రి శ్రీనివాసులు ఆధ్వర్యంలో కేటీఆర్ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. నిరసన కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు మేస్త్రి శ్రీను, కిసాన్ కాంగ్రెస్ వనపర్తి జిల్లా అధ్యక్షుడు వేముల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు బస్సులో ఉచిత ప్రయాణం కల్పించడాన్ని జీర్ణించుకోలేక బీఆర్ఎస్ నాయకుడు మాజీ మంత్రి కేటీఆర్ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పట్ల అనుచితంగా మాట్లాడి కించపరుస్తూ బస్సులలో బ్రేక్ డాన్సులు, రికార్డింగ్ డాన్సులు చెయ్యండి అంటూ అత్యంత అవహేళనంగా మాట్లాడడం పట్ల తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. తెలంగాణలో ఉండే మహిళలకు వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. మహిళలకు పట్ల ఇదేనా నీ సంస్కారం , మీ తల్లిదండ్రులు మీకు మహిళల పట్ల నేర్పిన గౌరవం ఇదేనా కేటీఆర్ ఇలాగే మరోసారి మహిళలను కించపరిచేలా మాట్లాడితే అక్కచెల్లెళ్లతో కేటీఆర్ కు చీపురు దెబ్బలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కొత్తకోట పట్టణ కార్యదర్శి పి. రవీందర్ రెడ్డి, సలీం ఖాన్, జెసిబి రాములు, రాష్ట్ర ఫిషరీస్ కార్యదర్శి సంద వెంకటేష్, జెకె రాజు, కదిరే సాయిలు, ఎండి గఫార్, ముంత సాయిలు యాదవ్, వనపర్తి కృష్ణారెడ్డి, రాములు యాదవ్, వలుగోమని శ్యాం, మద్యం మోని అంజన్న యాదవ్, బాలరాజ్, శ్రీకాంత్, మహేశ్వర్ రెడ్డి, దిలీప్ రెడ్డి, అబ్బు, బాలరాజు, ఖలీల్, మహేష్, రాములు, కొత్తకోట సోషల్ మీడియా కార్తీక్ గౌడ్, దేవరకద్ర సోషల్ మీడియా నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి వనపర్తికి రాక



కార్యకర్తలతో సమావేశమైన శివసేనరెడ్డి

**వనపర్తి టౌన్ ఆగష్టు 16 ప్రభాతవార్త :** ప్రతిష్టాత్మక యూత్ కాంగ్రెస్ ఎన్నికలలో తన ముఖ్య అనుచరుడు ,జిల్లా తరపున పాండు సాగర్ ను ప్రతిపాదించి ఇక్కడకు వచ్చిన నాయకులు అందరికీ దిశానిర్దేశం చేసిన రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ఇబ్బంది పడుతున్న వేళ శుక్రవారం శివసేనారెడ్డి ఎమ్మెల్యేతో ఫోన్లో మాట్లాడి పాండు సాగర్ కు జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎన్నుకుందామని చెప్పడంతో వారు కూడా రేపు వచ్చి మీటింగ్ పెట్టి నిర్దేశిస్తామని చెప్పడంతో అందరూ హర్షం వ్యక్తం చేస్తూ పాండు సాగర్‌ను జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్‌గా ఎన్నుకోవాలని కాంగ్రెస్ నాయకులను కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, పిసిసి డెలిగేట్ శంకర్ ప్రసాద్, పీసీసీ ప్రధాన కార్యదర్శి తిరుపతయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెబ్బేర్ శ్రీనివాస్ గౌడ్, సురేందర్ గౌడ్, మాజీ కౌన్సిలర్ సతీష్ యాదవ్, మాజీ ఎంపీపీ శంకర్ నాయక్, మాజీ జెడ్పిసి రమేష్ గౌడ్, తెలంగాణ ఉద్యమకారుడు విష్ణు, గుమ్మం రాజు, కౌన్సిలర్ మధు, కౌన్సిలర్ బ్రహ్మాచారి, షఫీ, టీ రాములు సింగో డైరెక్టర్ పెబ్బేరు, శ్రీరంగపురం మండల అధ్యక్షుడు శ్రీహరి రాజు, యూత్ కాంగ్రెస్ అధికార ప్రతినిధి విష్ణువర్ధన్ రెడ్డి ఆవుల రమేష్, వాల్యా నాయక్, శివశంకర్ యాదవ్, శివ నాయక్, యూత్ కాంగ్రెస్ యాదయ్య, జయశంకర్, యాపర్ల రామ్ రెడ్డి, వనపర్తి మండల అధ్యక్షుడు రవికుమార్ యాదవ్, యూత్ కాంగ్రెస్ వివిధ శాఖల వారు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రక్షణ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని డాక్టర్ నిరసన



రాజీవ్ చౌరస్తాలో నిరసన వ్యక్తం చేస్తున్న జూనియర్ డాక్టర్లు

**వనపర్తి ప్రతినిధి ఆగష్టు 16 ప్రభాతవార్త :** వనపర్తి గవర్నమెంట్ ఆసుపత్రి నుండి రాజీవ్ చౌరస్తా వరకు ర్యాలీగా వచ్చి జూనియర్ వైద్యులు ఆందోళన చేపట్టారు. బాధితురాలి కుటుంబానికి న్యాయం చేయాలని కొద్దిసేపు ఓపి సేవలను బహిష్కరించారు. వనపర్తి జిల్లా మెడికల్ కళాశాల వైద్య విద్యార్థులు, జూనియర్ డాక్టర్లు నిరసన ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణం నుంచి రాజీవ్ చౌక్ లో నిలబడి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జూనియర్ డాక్టర్లు మాట్లాడుతూ...తమకు వృత్తి పరంగా కాపాడే రక్షణ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని కోరారు. కోల్‌కత్తాలో జరిగిన ఘటనలో నిందితుడిని కఠినంగా శిక్షించాలని ఇలాంటి ఘటనలు మళ్ళీ పునరావృతం కాకుండా ప్రభుత్వంలు కఠినమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేదంటే దశల వారీ ఉద్యమం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు, డాక్టర్ సక్రనాయక్, డాక్టర్ నవీన్ కుమార్ రెడ్డి, డాక్టర్ శివరాజు, డాక్టర్ మనిషా, డాక్టర్ దీప్తి, డాక్టర్ శృతి, డాక్టర్ రచన, డ్యూటీ డాక్టర్లు జూనియర్ డాక్టర్లు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తైక్వాండో పోటీలలో గోల్డ్ మెడల్స్ సాధించిన విద్యార్థులు

### విద్యార్థులను సన్మానిస్తున్న సాప్ చైర్మన్ శివసేన రెడ్డి



విద్యార్థులను సన్మానిస్తున్న తెలంగాణ సాప్ చైర్మన్ శివసేనరెడ్డి

**వనపర్తి రూరల్ ఆగష్టు 16 ప్రభాతవార్త :** రాష్ట్రా సాథయి తైక్వాండో పోటీలలో వినయ్ కుమార్ జూనియర్ 51 గోల్డ్ మెడల్, వైష్ణవి జూనియర్ అండర్ 68 కేజీలలో గోల్డ్ మెడల్, నందు సబ్ జూనియర్ అండర్ 16 కేజీలలో గోలన్డ మెడల్, శేషాద్రి సీనియర్ అండర్ 63 కేజీలలో బ్రాంచ్ మెడల్, కాజల్ జూనియర్ 58 కేజీలలో బ్రాంచ్ మెడల్, అమీనా క్యాడేట్ అండర్ 28 కేజీలు సిల్వర్ మెడల్ సాధించారు. మెడల్స్ సాధించిన విద్యార్థులను తెలంగాణ సాప్ చైర్మన్ శివసేన రెడ్డి విద్యార్థులను అభినందించారు. గోల్డ్ మెడల్స్ సాధించిన విద్యార్థులు సెప్టెంబర్ 8 నుండి 10 వరకు ఢిల్లీ ఆగ్రాలో జరిగే జాతీయ స్థాయి తైక్వాండో పోటీలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో యువజన అధ్యక్షులు చీరల పాండు సాగర్, పీఈటి సుజాత పాల్గొన్నారు. విద్యార్థులను వనపర్తి జిల్లా తైక్వాండో ఫౌండర్ జి. ప్రభాకర్ గౌడ్, అద్యక్షులు జి. స్వామి ప్రధాన కార్యదర్శి కె వెంకటేష్ కోశాధికారి ఏ మహేష్, తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే శ్రీహరి మాస్టర్, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎం శ్రీనివాసులు విద్యార్థులను అభినందించారు.

## పుస్తకాన్ని ఆవిష్కరించిన రిజిస్ట్రార్ డా.మధుసూదన్‌రెడ్డి



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న రిజిస్ట్రార్ అధ్యాపక బృందం

**మహబూబ్‌నగర్ బ్యూరో,ఆగష్టు 16 ప్రభాతవార్త :** పాలమూరు యూనివర్సిటీలో పరిపాలన భవనంలో డిజిటల్ మార్కెటింగ్ అనే పుస్తకాన్ని రిజిస్ట్రార్ డా. మధుసూదన్‌రెడ్డి ఆవిష్కరించారు. కన్వీనర్ డా.ఎస్ఎన్ అర్జున్‌కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన డిజిటల్ మార్కెటింగ్ హెచ్‌ఆర్ అండ్ ఫైనాన్షియల్ రంగాలపై దీని ప్రభావం అంశం మీద వచ్చిన జర్నల్స్‌ను ఐఎస్‌బిఎన్ పుస్తక రూపంలో తీసుకొచ్చారు. ముఖ్య అతిథిగా రిజిస్ట్రార్ ప్రసంగిస్తూ స్టార్టప్‌లు తమ ఉత్పత్తులను డిజిటల్‌గా ప్రచారం చేయడంలో ఈ పుస్తకం ఎంతగానో ఉపయోగపడుతుందని, కాన్ఫరెన్స్ పుస్తకాన్ని ప్రచురించినందుకు వ్యాపార నిర్వహణ విభాగం కన్వీనర్, సిబ్బందిని అభినందించారు. కన్వీనర్ డా. అర్జున్‌కుమార్ మాట్లాడుతూ దేశంలో డిజిటల్ మార్కెటింగ్‌పై జరిగే పరిశోధన పత్రాలను ఇందులో ముద్రించామని, విద్యార్థులకు, స్కాలర్స్‌కు ఈ బుక్ ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని అన్నారు. కార్యక్రమంలో డా. ఎం. కృష్ణయ్య, వైస్ ప్రిన్సిపాల్, విభాగాధిపతులు, డా.వి. ప్రభాకర్‌రెడ్డి, డా. కె.నాగసుధ, డా. ఎం.రాజశేఖర్, డా. జిమ్మికార్టన్, డా.కె. శ్రీధర్‌రెడ్డి, అధ్యాపకులు గాలెన్న, వెంకటేష్, సురేష్, డా.పి. సిలాస్, ఎల్. విజయ్, డా. టి. రవిందర్‌గౌడ్, డా.జె. తిరుపతయ్య పాల్గొన్నారు.

## జోగులాంబ సన్నిధిలో సీఎం సోదరుడు



అమ్మవారిని దర్శించుకున్న జగదీశ్వర్ రెడ్డి

**గద్వాల ఆగష్టు 16 ప్రభాతవార్త :** జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ పట్టణంలోని శ్రీజోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి సన్నిధిలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోదరుడు జగదీశ్వర్ రెడ్డి శుక్రవారం అమ్మవారిని, బాల బ్రహ్మేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి దర్శనానికి వచ్చిన జగదీశ్వర్ కి ఆలయ చైర్మన్, ఈవో, అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. అర్చకులు ఆలయ విశిష్టతను వివరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అమ్మవారి దర్శనం చేసుకోవడం చాలా సంతోషంగా ఉందని జగదీశ్వర్ రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రజలు ఎలాంటి కష్టాలు లేకుండా సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని కోరుకుంటున్నాను అని ఆయన తెలిపారు.

## శాస్త్రోక్తంగా వరలక్ష్మి వ్రతం



వరలక్ష్మి వ్రతం నిర్వహిస్తున్న మహిళలు

**మక్తల్,ఆగష్టు 16 ప్రభాతవార్త :** మక్తల్ పట్టణంలోని సరస్వతి శిశు మందిర్‌లో శుక్రవారం సామూహిక వరలక్ష్మివ్రతం శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 15 మంది మహిళలతో వ్రతం నిర్వహించి ప్రత్యేక పూజలు జరిపారు. కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగ్లా లక్ష్మీకాంత్‌రెడ్డి, పాఠశాల ప్రబంధకారిణి అధ్యక్షులు రఘుప్రసన్నభట్, కార్యదర్శి ప్రతాప్‌రెడ్డి, నర్సింహారెడ్డి, పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.



వరలక్ష్మి వ్రతం నిర్వహిస్తున్న మహిళలు

**ఉప్పునుంతల,ఆగష్టు 16 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ఉప్పునుంతల శ్రీ కేదారేశ్వర ఆలయంలో శుక్రవారం ఘనంగా సామూహిక వరలక్ష్మి వ్రతాలు, పూజలు చేశారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని సామూహిక వరలక్ష్మి వ్రతాలు చేశారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.

**ఉట్కూర్, ఆగష్టు 16 ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని భవన్‌మందిర్ దగ్గర సోమవంశీయ సహస్రార్చున సమాజ్ మహిళా మండలి సభ్యుల ఆధ్వర్యంలో శ్రావణ శుక్రవారం సందర్భంగా మహిళలు సామూహిక వరలక్ష్మి వ్రతంలో పాల్గొన్నారు. పురోహితుడు హరి సర్వోత్తమ్‌చారి వ్రతకథను వివరించారు. శ్రావణ శుక్రవారం వరలక్ష్మి వ్రతం ఆచరించిన అష్టలక్ష్మి దేవతలను ఆచరించిన పుణ్యంతో పాటు ఐష్టైశ్వర్యాలు సిద్ధిస్తాయని మహిళల విశ్వాసం. పూజలో అశోక్ చౌదరి దంపతులు కూర్చోగా మహిళలు పూజలో పాల్గొన్నారు.



## ఏఎస్పీ రామ్‌దాస్ తేజవాత్‌కు ఘన సన్మానం



ఏఎస్పీ ని సన్మానిస్తున్న శ్రీలత రెడ్డి

**కొత్తకోట ఆగష్టు 16 ప్రభాతవార్త :** కొత్తకోట మండలం సంకిరెడ్డి పల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీలత రెడ్డి వనపర్తిజిల్లా ఏఎస్పీ రామ్‌దాస్ తేజావత్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లా కేంద్రంలోని ఎస్పీ ఆఫీసులో పూలబొకే అందజేశారు. ఆగష్టు 15 స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఉత్తమ సేవ పథకం తీసుకున్నందుకు అభినందిస్తున్న శాలువా పూలమాలలతో ఘనంగా సత్కారించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవరకద్ర ఎస్ఎస్‌యుఐ ప్రెసిడెంట్ ఎండి ముస్తాఫా, మన్యం, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధలతో వరలక్ష్మీవ్రతం

- వ్రతాలు ఆచరించిన మహిళలు



మహబూబ్‌నగర్ ఎలమ్మ ఆలయంలో..

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 16, ప్రభాతవార్త:** జిల్లాలో వరలక్ష్మి వ్రతాలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. మహబూబ్‌నగర్‌లోని బస్టాండ్ ఎదురుగా ఉన్న ఎల్లమ్మ ఆలయంలో మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా జడ్చర్లలోని విద్యానగర్ కాలనీలోని సంతోషిమాతా ఆలయంలో సామూహిక వరలక్ష్మి వ్రతాలు నిర్వహించారు. మహిళలు అనేక సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో అమ్మవారిని కొలిచారు. బాదేపల్లిలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ ఉన్నత పాఠశాలలో వరలక్ష్మి వ్రతం నిర్వహించారు. పాఠశాల అధ్యక్షురాలు పద్మలీల మాట్లాడుతూ ధర్మాన్ని సంస్కృతిని కథలు తెలియజేసే విద్యాలయం సరస్వతి శిశుమందిర్ అని, నైతిక విలువలతో కూడిన విద్యను అందిస్తున్నట్లు తెలిపారు. మహిళా ఉపాధ్యాయులతో కలిసి సామూహిక వ్రతం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. బాదేపల్లి రేణుకా ఎల్లమ్మ, ఆలయంలో వ్రతం ఆచరించారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు కుంకుమార్చన నిర్వహించారు.

**మక్తల్ టౌన్, ఆగష్టు 16 ప్రభాతవార్త:** పట్టణంలో వెలసిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో శ్రావణ శుక్రవారం వరలక్ష్మి మాతకు అభిషేకం, సామూహిక కుంకుమార్చన, అష్టోత్తర శతనామావళి, మహిళా సంఘం ఆధ్వర్యంలో వరలక్ష్మీవ్రతం ఘనంగా నిర్వహించారు. పట్టణ పరిసర గ్రామాల ప్రజలు అమ్మవారిని దర్శించుకుని వారి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం జక్లేర్ శ్రీనివాస్‌శెట్టి, జ్యోతి దంపతులు కూతురు, కుమారుడు, మైత్రి, మహేష్ అమ్మ వారికి అభిషేకము, పల్లకిసేవా రథోత్సవం, అన్నదానం నిర్వహించారు. గత కొన్ని సంవత్సరాల నుండి దేవాలయంలో శ్రావణ శుక్రవారం నాడు వరలక్ష్మి వ్రతం నిర్వహిస్తున్నట్లు మహిళా సంఘం వారు తెలిపారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య మహిళా సంఘం, ఆర్యవైశ్య సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# జయన్న తిర్మలాపూర్‌లో డ్రైడే ఫ్రైడే

- డెంగ్యూ, చికెన్ గున్యా, మలేరియా వంటి సంక్రమిత వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి
- ఫీవర్ సర్వే పకడ్బందీగా చేయాలి : జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**గోపాల్‌పేట ఆగష్టు 16 ప్రభాతవార్త :** గోపాల్‌పేట మండలంలోని జయన్న తీర్మలాపూర్ గ్రామాన్ని శుక్రవారం రోజు జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సందర్శించారు. గ్రామంలో గత నెల డెంగ్యూ కేసు నమోదు అయిన ఇంటిని సందర్శించిన. ఆ ఇంటి వారితో మాట్లాడి వారి ఆరోగ్య సమస్యలు అడిగి తెలుసుకున్నారు. చుట్టపక్కల పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, నిలువ ఉన్న స్వచ్ఛమైన నీటిలో డెంగ్యూ కారకమయ్యే దోమలు గుడ్లు పెడతాయి అందువల్ల ఎక్కడ నిలువ నీరు వర్షపు నీరు ఉండకుండా పారవేయాలని కాలని వాసులకు అవగాహన కల్పించారు, ప్రతి శుక్రవారం అర గంట సమయం కేటాయించి నిలువ నీరు పారబోస్తే దోమల వ్యాప్తిని అరకట్టవచ్చు అన్నారు. జ్వరాలు నమోదు అవుతున్న ప్రాంతాల్లో జ్వరం సర్వే నిర్వహించి రక్త నమూనాలు సేకరించి వ్యాధి లక్షణాలు కనుక్కోవాలని అధికారులను ఆదేశించారు. డెంగ్యూ, చికెన్ గున్యా, మలేరియా వంటి సంక్రమిత వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని వైద్య అధికారులను ఆదేశించారు. అనంతరం అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి రిజిస్టర్లు, స్టాక్ నిల్వలు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో గోపాల్ పేట మండల ప్రత్యేక అదికారి లక్ష్మి బాయి, వైద్య శాఖ నుండి ప్రోగ్రాం ఆఫీసర్ డా. సాయినాథ్ రెడ్డి, తహశీల్దార్ తిలక్, ఎంపీడీఓ శంకర్ నాయక్, మండల అంగన్వాడీ సూపర్ వైజర్ వసంత, గ్రామ పంచాయతీ కార్యదర్శి, అంగన్వాడీ టీచర్ వెంకటమ్మ, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# కెటిఆర్ బేషరతుగా క్షమాపణ చెప్పాలి : ఎమ్మెల్యే

**నారాయణపేట టౌన్, ఆగష్టు 16 ప్రభాతవార్త :** బస్సులో ఉచిత ప్రయాణం చేసే మహిళలపట్ల చులకనగా మాట్లాడిన మాజీ మంత్రి కెటిఆర్ వెంటనే క్షమాపణలు చెప్పాలని నారాయణపేట ఎమ్మెల్యే డా. చిట్టెం పర్ణికరెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలని ఉద్దేశంతో ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీ పథకాలలో ప్రత్యేకంగా మహిళలు ఉచితంగా బస్సులో ప్రయాణించే సౌకర్యం కల్పించడం జరిగిందన్నారు. మహిళల్లో ప్రభుత్వానికి మంచి పేరు రావడంతో ఓర్వలేని కెటిఆర్ బస్సుల్లో మహిళలతో బ్రేకు డాన్సులు, క్లబ్ డాన్సులు చేయించుకున్న పర్వాలేదు అంటూ మహిళల గురించి చులకనగా మాట్లాడడం తగదన్నారు. కెటిఆర్ మాట్లాడిన మాటలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. బాధ్యత గల హోదాలో పనిచేసిన కెటిఆర్ మాట్లాడిన మాటలకు రాష్ట్రంలోని మహిళలందరూ మనోవేదనకు గురవుతున్నారన్నారు. ఇకమీదట మహిళల గురించి మాట్లాడేటప్పుడు నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలని లేకుంటే వారికి మహిళలే తగిన బుద్ధి చెప్తారన్నారు.

# హిందూ ధర్మ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో భారీ ర్యాలీ

**అయిజ ఆగష్టు 16 ప్రభాతవార్త :** మండల కేంద్రంలో శుక్రవారం హిందూ ధర్మపరిరక్షణ సమితి ఆధ్వర్యంలో బంగ్లాదేశ్ లో హిందువుల పై జరుగుతున్న దాడులను వ్యతిరేకిస్తూ భారీగా ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో జోగులాంబ గద్వాల జిల్లా బిజెపి అధ్యక్షుడు రామచంద్రా రెడ్డి ఆధ్వర్యంలో మండల, పట్టణ బిజెపి నాయకులు, బిఆర్ఎస్, పార్టీ యువజన నాయకులు మాల మల్లికార్జున్, పట్టణ వ్యాపారులు, ప్రజలు స్వచ్ఛందంగా ఈ బంధు ర్యాలీ లో పాల్గొని, బంగ్లాదేశ్ లో హిందువుల కు సంగిబావము తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు జే. అశోక్ (అడ్వకేట్), భగత్ రెడ్డి, వెంకటేష్ యాదవ్, బిఆర్ఎస్. పార్టీ సీనియర్ యువ నాయకుడు మాల మల్లికార్జున్, ప్రైవేట్ విద్యా సంస్థల యాజమాన్యాలు, వ్యాపార సంస్థల నాయకులు, వ్యాపారులు, అయిజ పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

# గుర్తింపు లేని వాహనాలకు వేలం

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగష్టు 16 ప్రభాతవార్త:** జిల్లా పోలీస్‌శాఖ తనిఖీలలో పట్టుబడ్డ, దొరికిన వాహనాలను ఎవరు తీసుకొని పోనందున వాటిని బహిరంగ వేలం వేయనున్నట్లు సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ జానకి తెలిపారు. ఇప్పటివరకు పోలీస్ ఆధీనంలో 76 వాహనాలు ఉన్నట్లు తెలిపారు. ఈ వాహనాలకు సంబంధించిన వివరాలను ఫేస్‌బుక్/ ట్విట్టర్, ఇతర సామాజిక మాధ్యమాల్లో ఉంచినట్లు ఎస్పీ తెలిపారు. ఇందులో 1 నాలుగు చక్రాల వాహనం, 10 మూడు చక్రాల వాహనాలు, 65 ద్విచక్ర వాహనాలు ఉన్నట్లు వివరించారు. వీటిని జడ్చర్లలోని పోలీస్ శిక్షణా కేంద్రంలో ఉంచినట్లు తెలిపారు. వాహనానికి సంబంధించిన ఇంజన్ నంబర్, ఛాసిస్ నంబర్ మరియు రిజిస్ట్రేషన్ నంబర్‌ల ఆధారంగా గుర్తించి బాధితులకు అప్పగించడం జరుగుతుందన్నారు. వాహనం ఆర్‌సి సర్టిఫికెట్లు తీసుకుని జిల్లాకేంద్రంలోని ఎస్పీ కార్యాలయంలో నోడల్ ఆఫీస్ బి.నగేష్, రిజర్వ్ ఇన్స్‌పెక్టర్ ఆఫ్ పోలీస్ (ఎంటిఓ) డిఎఆర్ మహబూబ్‌నగర్ 8712659329ను సంప్రదించాలని అన్నారు. ఈ వాహనాలను ఎవరు స్వీకరించని పక్షంలో వాటికి ప్రచురణ జరిగిన 14 రోజుల తరువాత ఈనెల 30న చట్ట ప్రకారం బహిరంగ వేలం వేయబడుతుందన్నారు.

# నేడు పేటలో మూడు గంటలు విద్యుత్ అంతరాయం

**నారాయణపేట టౌన్, ఆగష్టు 16 ప్రభాతవార్త :** నారాయణపేట పట్టణంలో శనివారం ఉదయం 10 గం.లనుండి 1 గం.ల వరకు ఉప విద్యుత్ కేంద్రంలో 11 కె.వి ఫీడర్ మరమ్మతు పనుల కారణంగా విద్యుత్ అంతరాయం ఉంటుందని ఏఈ మహ్మద్ రఫీ తెలిపారు. చిన్నపిల్లల ఆసుపత్రి ఫీడర్ కింద పాత బస్టాండ్, మనోహర్ థియేటర్, ఆజ్కంపేట ఏరియా రవితేజ స్కూల్ ఏరియా ఆర్డీఓ ఆఫీస్ ఏరియా, మ్యాదర్వాడి ప్రభుత్వ ఆసుపత్రిల, పళ్ళ, వెజిటేబుల్ మార్కెట్ ఏరియా మహంకాళి స్ట్రీట్ కిందిగేరి, ఓపెన్‌వెల్ ఏరియా, జంగిటిగడ్డ, శివాజీనగర్ తదితర ప్రాంతాలు వస్తాయి అలాగే యాదగిరి ఫీడర్ కింద యాదిగిరి రోడ్డు ప్రతిభ కళాశాల బ్యాక్‌సైడ్ ఏరియా శాతవాహన కాలనీ ఏరియా గురుకుల స్కూల్ సత్యనారాయణ టెంపుల్ ఏరియా పళ్ళ ఎక్లాస్‌పూర్ రోడ్డు వస్తాయి. కావున విద్యుత్ వినియోగదారులు, వ్యాపారులు ఈ అంతరాయానికి సహకరించాలని ఏఈ కోరారు.

# పేటలో కెటిఆర్ దిష్టిబొమ్మ దహనం

**నారాయణపేట టౌన్, ఆగష్టు 16 ప్రభాతవార్త :** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటి, నారాయణపేట ఎమ్మెల్యే డా. చిట్టెం పర్ణికారెడ్డిల ఆదేశాల మేరకు శుక్రవారం నారాయణపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు ఎండి సలీం ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసిన బిఆర్ఎస్ పార్టీ మాజీ మంత్రి కెటిఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈసందర్భంగా ఎండి సలీం మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పథకాల్లో మహిళలకు ప్రాధాన్యత ఇవ్వడంతో ఓర్వలేక మతి భ్రమించి మహిళల పట్ల ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారన్నారు. పదేళ్లలో తెలంగాణలో పబ్బులు, క్లబ్‌లతో గబ్బు పట్టించిన కెటిఆర్ వెంటనే తెలంగాణ మహిళలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. మరోసారి మహిళల గురించి ఇష్టమొచ్చినట్లు అనవసరంగా నోరు పారేసుకుంటే మహిళలే తిరగబడి తరిమికొట్టే రోజు వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎండి గౌస్, బోయ శరణప్ప, యూసుఫ్ తాజ్, ఎరుకలి వెంకటయ్య, వెంకట్‌రెడ్డి, జట్రం విష్ణు, జనార్ధన్‌గౌడ్, పళ్ల అనిల్, బోయ విజయ్, మారెప్ప, అంజి, రవికిరణ్, శ్రీనివాస్, మజర్ సోఫి, హనీఫ్, ప్రశాంత్, ఆనంద్, గోవర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.

# రైతులకు ఇబ్బంది కాకుండా చూడాలి

- నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



రైతులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

**తెల్కపల్లి, ఆగష్టు 16 ప్రభాతవార్త:** రుణమాఫీ విషయంలో మళ్లీ రుణాలు అందజేసే విషయంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాలను నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బి. సంతోష్ సందర్శించి వివిధ రకాల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విలేఖరులతో మాట్లాడుతూ మండలంలో ధరణి సమస్యలు, రైతుల రుణమాఫీ గురించి తెలుసుకోవడం, అంగన్‌వాడీల పనితీరు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను సందర్శించడం జరిగిందని అన్నారు. తహసిల్దార్ కార్యాలయానికి చేరుకుని ధరణి కార్యక్రమాలు ఏ విధంగా జరుగుతున్నాయో తహసిల్దార్ పాండునాయక్‌ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మండల కేంద్రంలోని సింగిల్ విండో కార్యాలయానికి చేరుకుని సిబ్బందిని రుణమాఫీ వివరాలు అడిగి తెలుసుకోవడం జరిగింది. రుణమాఫీ వచ్చిన వారికి మళ్లీ రుణాలు వెంటనే మంజూరు చేస్తున్నందుకు పిఏసిఎస్ పనితీరును రైతులకు అందిస్తున్న సేవలకు పిఏసిఎస్ సిబ్బందిని అభినందించారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్‌తోపాటు, తహసిల్దార్ పాండునాయక్, మండల వ్యవసాయాధికారి డి.సందీప్‌కుమార్‌రెడ్డి, ముఖ్య కార్యనిర్వహణాధికారి, వివిధ శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు ప్రభుత్వ పథకాలు

- అర్హులైన మహిళలు పథకాలను సద్వినియోగం చేసుకోవాలి
- రాష్ట్ర ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్, టూరిజం శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు
- సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో ఇందిర మహిళా శక్తి క్యాంటీన్‌ప్రారంభం



మహిళా శక్తి క్యాంటీన్‌ను ప్రారంభిస్తున్న మంత్రి

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఆగష్టు 16 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని రంగాల్లో మహిళలను ఆర్థికంగా ఎదిగేందుకు అనేక పథకాలు రూపొందిస్తుందని వీటిని అర్హులైన మహిళలు ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్, టూరిజం శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. శుక్రవారం నాగర్‌కర్నూల్ జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని మొదటి అంతస్తులో ఉన్న ప్రత్యేక గదిలో నూతనంగా జిల్లా మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇందిర మహిళా శక్తి క్యాంటీన్‌ను రాష్ట్ర ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్, టూరిజం శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు స్థానిక ఎమ్మెల్యే



మహిళా శక్తి క్యాంటీన్‌ను పరిశీలిస్తున్న మంత్రి జూపల్లి

కూచకుళ్ల రాజేష్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్‌లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఎన్నికల మెనిఫెస్టోలో రూపొందించిన హామీలను అమలులోకి తీసుకొని వచ్చిందన్నారు. అలాగే రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అర్హులైన రైతులకు రుణమాఫీ అమలు చేసి రైతుల ఖాతాల్లోకే డబ్బులు జమయ్యేలా చేసిన ఘనత తమ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకుంటుందని, రాబోవు రోజుల్లో కూడా యువతకు, విద్యార్థులకు, మహిళలకు అవసరమైన అన్ని అభివృద్ధి, సంక్షేమ పథకాలను రూపొందించడం జరుగుతుందన్నారు. ఇందిర మహిళా శక్తి క్యాంటీన్ల ద్వారా మహిళలు ఆర్థికంగా ఎదగాలని, వారికి అవసరమైన అన్ని సౌకర్యాలు ప్రభుత్వం తరుపున సమకూరుస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు కే.సీతారామారావు, దేవ సహాయం, డీఆర్డీఏ పీడీ చిన్న ఓబులేష్, డీపీఎం అరుణాదేవీ, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# చెత్తకు నిలయంగా జాతర మైదానం



అపరిశుభ్రంగా మారిన కురుమూర్తి పరిసరాలు

**చిన్నచింతకుంట, ఆగష్టు 16 ప్రభాతవార్త :** జిల్లాలో పేరుగాంచిన దేవాయలాల్లో ఒకటైన శ్రీకురుమూర్తి స్వామి దేవస్థాన పరిసర ప్రాంతాలు చెత్తకు నిలయాలుగా మారాయని భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. శుక్రవారం శ్రావణ వరలక్ష్మి వ్రతం పర్వదినాన శ్రీ కురుమూర్తి స్వామి దేవస్థాన రాజగోపురం ముందు చెత్త పేరుకుపోయి పాత ప్లాస్టిక్ చెప్పులు, ఖాళీ బీరు సీసాలు దర్శనమిస్తున్నాయి. స్వామివారిని దర్శించుకునేందుకు వివిధ ప్రాంతాలనుండి వచ్చే భక్తులు జాతర మైదానం అపరిశుభ్రంగా ఉండడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. శ్రావణ మాస మహోత్సవాలు ఆలయంలో జరుగుతున్నాయా ఒకవేళ జరిగితే జాతర మైదానంలో స్వచ్ఛతపై కార్యనిర్వహణాధికారి దృష్టి సారించకపోవడం దారుణమని భక్తులు వాపోతున్నారు. దేవస్థానంకు వచ్చే ఆదయంపైనే దృష్టి పెడుతున్నారే తప్ప అపరిశుభ్రతపై శ్రద్ధ చూపడం లేదని బిజెపి జిల్లా నాయకులు నంబిరాజు ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ప్రతి ఏటా దేవస్థాన ఆదాయం పెరుగుతున్న ఆలయ అభివృద్ధి మాత్రం జగడం లేదని జాతర మైదానంలో ఉన్న నీటి ట్యాంక్ వద్ద చెత్త పేరుకుపోయి దుర్వాసన వస్తున్న ఆలయ అధికారులు కన్నెత్తి చూడడం లేదని విమర్శలు వస్తున్న ఆలయ ఈఓ ఎందుకు దృష్టి సారించడం లేదని ఆయన ప్రశ్నించారు. ఆలయ అధికారుల పర్యవేక్షణ లోపం కారణంగానే జాతర మైదానంలోఎక్కడికి అక్కడ చెత్త పేరుకుపోయినశుభ్రం చేయడం లేదన్నారు. శ్రీకురుమూర్తి స్వామిని దర్శించుకునేందుకు వచ్చే భక్తులకు ఆలయ పరిసర ప్రాంతాలు అపరిశుభ్రంగా ఉండడంతో భక్తులు అసహనాన్ని వ్యక్తం చేస్తున్నారని ఇప్పటికైనాఆలయ ఈఓ దృష్టి సారించిజాతర మైదానంలో పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని భక్తులు కోరుతున్నారు. ప్రభుత్వాలు మారుతున్న శ్రీ కురుమూర్తి స్వామి దేవస్థానం అభివృద్ధికి నోచుకో వడం లేదని భక్తులు విమర్శిస్తున్నారు. శ్రీ కురుమూర్తిస్వామి దర్శనానికి వచ్చే భక్తులకు ప్రశాంతతను ఇచ్చేలా స్వచ్ఛతకు ప్రాధాన్యత ఇస్తూ ఆలయ అధికారులు భక్తుల మనోభావాలను గౌరవించాలని కోరుతున్నారు.

# కెటిఆర్ దిష్టిబొమ్మ దహనం



కెటిఆర్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు


**కోయిల్‌కొండ, ఆగష్టు 16 ప్రభాతవార్త:** ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత బస్సులో మహిళలు చేస్తున్న ప్రయాణం గురించి మాజీ మంత్రి కెటిఆర్ చేసిన వ్యాఖ్యలు సరికాదని మండల కాంగ్రెస్ నాయకులు ఆరోపించారు. మహిళలకు ఆర్టీసి బస్సులో ఉచిత ప్రయాణంపై మాజీ మంత్రి కెటిఆర్ చేసిన వ్యాఖ్యలకు నిరసనగా కెటిఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక లేనిపోని ఆరోపణలు చేయడం సమంజసం కాదని వారు మండిపడ్డారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రవి, కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకులు కేశవపూర్ రాముునాయక్, సత్యపాల్‌రెడ్డి, మాజీ ఎంపిటిసి యాదవ్‌కుమార్, నారాయణపేట కాంగ్రెస్ పార్టీ మండల ఓబిసి సెల్ కన్వీనర్ రవికుమార్‌యాదవ్, రామస్వామి, రవి నాయక్, కొండారెడ్డి, నరేష్‌గౌడ్, మంగ్యానాయక్, మైబు పాల్గొన్నారు.

# జడ్చర్లలో కుండపోత

- గంటపాటు కుదిపేసిన భారీ వర్షం
- నీటమునిగిన లోతట్టు ప్రాంతాలు
- నేతాజి చౌక్ జలమయం..ట్రాఫిక్ జామ్

**జడ్చర్ల, ఆగష్టు16, ప్రభాతవార్త:** జడ్చర్లలో శుక్రవారం సాయంత్రం కుండపోత వాన కురిసింది. గంటపాటు కురిసిన భారీ వర్షానికి పలు కాలనీలు జలమయం అయ్యాయి. నేతాజీ చౌక్ వద్ద ప్రధాన రహదారిపై వర్షపు నీరు చేరడంతో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడంది. దీంతో సిగ్నల్ గడ్డ వరకు ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. వరద నీటిలోకి పండ్ల బండ్లు సైతం కొట్టుకొచ్చాయి. ద్విచక్రవాహనదారులు వెళ్లలేనంతగా వర్షపు నీరు చేరడంతో వాహనచోదకులకు ఇబ్బందిగా మారింది. ప్రధానంగా డ్రైనేజీ కాలువలోకి వర్షపు నీరు పెద్ద ఎత్తున రావడంతో పద్మావతీ కాలనీలోని రోడ్లు మొత్తం జలమయమయ్యాయి. డ్రైనేజీలు నిండి నీరు రోడ్లపైకి రావడంతో కాలనీ రోడ్లు కంపుదుకొడుతున్నాయని కాలనీవాసులు వాపోతున్నారు. అయితే యేటా వర్షపు కాలంలో ఇబ్బందులు పడాల్సిందేనా..దీనికి శాశ్వత పరిష్కారం చూపరా అంటూ కాలనీవాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. 3వ వార్డు రాజీవ్‌నగర్‌లో రోడ్లపైకి భారీగా వర్షపు నీరు చేరడంతో లోతట్లు ప్రాంతాలు జలమయమయ్యాయి. పలువురి ఇండ్లలోకి వర్షపు నీరు చేరినట్లు స్థానికులు చెబుతున్నారు.







# ప్రజల ఆరోగ్యంలో ప్రైవేట్ ఆసుపత్రులు భాగస్వామ్యం కావాలి

- నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేష్‌రెడ్డి



దివ్య పాలి కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

**తెల్కపల్లి, ఆగష్టు16 ప్రభాతవార్త:** ప్రజల ఆరోగ్యం కాపాడడంలో ప్రైవేట్ ఆసుపత్రులు భాగస్వామ్యం కావాలని నాగంకర్నూల్ ఎమ్మెల్యే డా. కూచుకుళ్ల రాజేష్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీదివ్య పాలిక్లినిక్‌ను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండల కేంద్రాల్లో కూడా ఎంబిబిఎస్ చేసిన మంచి డాక్టర్లను ఏర్పాటు చేసి వైద్యం చేయించడం ఎంతో అభినందించాల్సిన అవసరం ఉందని అన్నారు. కార్యక్రమంలో కూచుకుళ్ల రాజేష్‌రెడ్డితో పాటు సింగిల్‌విండో వైస్ ప్రెసిడెంట్ మాములపల్లి యాదయ్య, మాజీ ఎంపిపి బండ పర్వతాలు, సింగిల్‌విండో డైరెక్టర్ రాజమహెందర్‌రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ బాలగౌడ్, మండల మాజీ వైస్ ప్రెసిడెంట్ నరెందర్‌గౌడ్, మాజీ ఎంపిటిసి విజయలక్ష్మి, శ్రీను, జిలాని, డా. అలేఖ్య, మల్లేష్ పాల్గొన్నారు.

# రైతులకు మంచి జరగాలి

(మొదటి పేజీ తరువాయి)

చొరవ చూపుతూ ప్రభుత్వ లక్ష్యం నెరవేరేలా తోడ్పాటును అందించాలని సూచించారు. పంట రుణమాఫీ పథకం అమలులో ఎదురవుతున్న సమస్యలు జిల్లా కలెక్టర్‌కు వివరించారు. ఆధార్ నెంబరు మిస్ మ్యాచ్ కావడం, టెక్నికల్ ఇష్యూస్, అడ్రస్‌లో మార్పు, డీబీటీ ఫెయిల్యూర్, ఖాతా నెంబర్స్ తప్పుగా ఉండటం లాంటి కారణాల వల్ల సమస్యలు ఎదురవుతున్నాయని కలెక్టర్‌కు తెలిపారు. రుణమాఫీ విషయంలో ఎలాంటి ఇబ్బందులు ఉత్పన్నం కాకుండా సంబంధిత శాఖల అధికారులతో సమన్వయాన్ని పెంపొందించుకొని ఈ ప్రక్రియను సాఫీగా నిర్వహించి జిల్లాకు మంచి పేరు వచ్చేలా చూడాలని హితవు పలికారు. ఏమైన సమస్యలు ఉంటే జిల్లా యంత్రాంగం దృష్టికి తీసుకొని రావాలని, రుణమాఫీ నిధుల కోసం బ్యాంకులకు వచ్చే రైతులతో స్నేహపూర్వకంగా సమన్వయంతో వ్యవహరించాలన్నారు. వారంలోగా తిరిగి బ్యాంకర్లతో జిల్లా మంత్రితో సమీక్ష సమావేశం నిర్వహిస్తారని, తదుపరి సమావేశానికి ఎంత మంది రైతులకు లోన్ రెన్యూవల్ చేశారో పూర్తి వివరాలతో బ్యాంక్ అధికారులు హజరు కావాలని కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో జిల్లా వ్యవసాయాధికారి చంద్రశేఖర్, ఎల్‌డీఎం శ్రీనివాస్, జిల్లాలోని బ్యాంక్ అధికారులు తదితరులు ఉన్నారు.

# ఇంటింటా పూర్తిస్థాయిలో జ్వరాల సర్వే నిర్వహించాలి

(మొదటి పేజీ తరువాయి)

గర్భిణీ స్త్రీలు చెకప్ కోసం వచ్చే వారికి రవాణా సౌకర్యం గురించి ఆరా తీశారు. చెకప్ కోసం సమయానికి రాని గర్భిణీ స్త్రీలను తిరిగి పిలిపించి చెకప్ చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వాసుపత్రిలో డాక్టర్లు సిబ్బంది . గ్రామాలలో పనిచేసే వైద్య సిబ్బంది వివరాలను అడిగి తెలుసుకున్నారు. అంతేకాక ఆసుపత్రి మైదానంలో పూర్తిస్థాయిలో గడ్డిని తొలగించి వివిధ రకాల పండ్ల మొక్కలను అలాగే పూలతో ఉండే ఆహ్లాదకరమైన మొక్కలను పెద్ద సంఖ్యలో మొక్కలను పెంచి ఆసుపత్రికి మంచి వాతావారణం ఉండేలా చూడాలని ఎంపీడీవో, ఏపీఓ పంచాయితీ కార్యదర్శిని ఆదేశించి ఆవరణలో ఆయన డాక్టర్లతో కలిసి మొక్కలను నాటారు. అనంతరం చాగాపురంలో గల పల్లె దవఖానను జిల్లా స్థానిక సంస్థల ఇంచార్జి అదనపు కలెక్టర్ నర్సింగ్ రావు పరిశీలించారు. అందులో వైద్య సిబ్బంది నిర్వహించే పలు రికార్డులను పరిశీలించారు. గర్భిణీ స్త్రీలకు గ్రామ ప్రజలకు అందించే వైద్య సేవలపై అడిగి తెలుసుకున్నారు. ఏడాది కిందట నిర్మించిన పల్లె దవఖానాలో వర్షం వచ్చిన సమయంలో వర్షపు నీరు కారుతుందని అలాగే విద్యుత్ సౌకర్యం లేదని అదనపు కలెక్టర్ దృష్టికి ఏఎన్ఎంలు తెచ్చారు. ఈకార్యక్రమంలో ఎంపీడీవోమహమ్మద్ హజార్, మొహియుద్దీన్, డాక్టర్లు సుష్మ, రాజశేఖర్ గౌడ్, ఎంపీహెచ్ఈఓ, శేఖరయ్య, సూపర్‌వైజర్ వెంకటేశ్వర్లు, చంద్రనాగమ్మ, ఏపీఓ శివజ్యోతి ఆసుపత్రి సిబ్బంది తదితరులు ఉన్నారు.

# ధరణి దరఖాస్తులు పెండింగ్‌లో ఉంచొద్దు

(మొదటి పేజీ తరువాయి)

నిబంధనల ప్రకారం సక్రమంగా పరిష్కరించాలని, అలాగే ఆర్ఎస్ఆర్ వంటి వాటి విషయం లో సమగ్రంగా విచారణ నిర్వహించి పరిష్కరించాలనిఆదేశించారు. అలాగే ధరణికి సంబంధించిన నివేదికలన్నింటిని సమగ్రంగా రూపొందించి పంపించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తహసిల్దార్ కార్యాలయానికి పని పని నిమిత్తం వచ్చిన వారితో మాట్లాడి వారి సమస్యను అడిగి తెలుసుకున్నారు.

# వట్టెం నిర్వాసితులకు ఇచ్చిన హామీలన్ని అమలు చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

కల్పనతో పాటు దేవాలయాల నిర్మాణం కోసం 5 ఎకరాల భూమిని కేటాయించిందని తెలిపారు. కాలనీలో సిసి రోడ్లు, విద్యుత్ లైన్ పనులు, అండర్ డ్రైనేజీ, వాటర్‌లైన్ పనులు చేపట్టిన ఇప్పటివరకు ఆలయాల నిర్మాణానికి ఎలాంటి ఆర్థిక సాయం అందజేయలేదని అన్నారు. ఈనెల 11న కనీసం ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ట చేసుకుందామని ఆలయ నిర్మాణం కోసం కేటాయించిన భూమిలో దిమ్మె ఏర్పాటు చేస్తుంటే గతంలో ఉన్న భూమి యజమానులు అడ్డుకుంటున్నారని తహసిల్దార్ జనుంపల్లి శ్రీరాములు, ఎస్సై నాగశేఖర్‌రెడ్డిలకు వివరించారు. అక్కడే ఉన్న హెచ్ఈఎస్ జీఎం సుబ్రమణ్యం సమాధానం చెబుతూ ఆలయ నిర్మాణానికి ఒప్పుకున్న ఆర్థిక సాయాన్ని వచ్చేనెలలో ఆలయ కమిటి ఖాతాలో జమ చేస్తామని హామీ ఇచ్చారు. అలాగే వారం రోజుల్లో భూసర్వే చేసి ఆర్‌అండ్‌ఆర్ కాలనీకి బౌండరీ ఏర్పాటు చేయిస్తామని తహసిల్దార్, ఎస్సైలు నిర్వాసితులకు హామీ ఇవ్వడంతో తమ నిరసన విరమించారు. నిరసన వ్యక్తం చేసిన వారిలో తిరుపతినాయక్, పాండునాయక్, రాములునాయక్, దాసు, భగవంతు, బాల్‌రామ్, మల్లయ్య ఉన్నారు.



నిర్వాసితులతో మాట్లాడుతున్న ఎస్సై నాగశేఖర్‌రెడ్డి, హెచ్‌ఈఎస్‌జీఎం సుబ్రహ్మణ్యం